ANDHRA BHOOMI Phone: Editorial — 74085
SECUNDERABAD ANDHRA PRADESH Office — 73244

Reg. R. 300

File Copy

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

111749

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్లాజియల్ 249 సెం.మీ. వరకు	సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	.. 2-00
కంపెనీ మెంబర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం.మీ. 4-00 (సర్ చార్జి అదనం)

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 7 : సంచిక 273 * సికిందరాబాద్ 10-7-1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

మూడుకోట్ల ఖర్చుతో నిజామ్‌సాగర్ డామ్ ఎత్తు పెంచే పథకం

ఆల్కహాల్ ఫ్యాక్టరీ రజతోత్సవంలో ముఖ్యమంత్రి ప్రకటన

అభివృద్ధి పన్ను రూపంలో ఆయకట్టు రైతుల నుండి ముందుగా నిధుల సేకరణకు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
షక్కర్‌నగర్, బోధన్, జూలై 9

నిజాంసాగర్ రిజర్వాయర్ ఆయకట్టు ఎత్తు పెంచడానికి కాలువల మరమ్మత్తుకు ప్రభుత్వం ఒక పథకం రూపొందించినదని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ పథకం అమలుకు 3 కోట్లరూపాయలు వ్యయమౌతాయని ఆయన చెప్పారు. ఈ మొత్తాన్ని ముందే అభివృద్ధి పన్నురూపంలో రైతుల నుంచి ఈ పని త్వరగా పూర్తిచేయడంలో తోడ్పడాలని ఆయన ఈ ప్రాజెక్టు ఆయకట్టు దార్లకు విజ్ఞప్తి చేశారు.

గోదావరిపై బ్యారేజీ నిర్మాణానికి కూడా, ముందే అభివృద్ధి పన్ను రూపంలో నిర్మాణ వ్యయాన్ని సమకూర్చుకొంటున్నారనీ, ఈ ఆయకట్టు ఎత్తు పెంచడానికికూడా ఇదే పద్ధతి అనుసరించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ జీతాలతో సహా ఈప్రాజెక్టు ఆయకట్టులోనిభూములన్నీటిపై ఎకరానికి సంవత్సరాపాయల చొప్పున అభివృద్ధి పన్ను వసూలు చేయడంద్వారా ముందే నిధులు సమకూర్చుకోవలెనని ఆయనచెప్పారు.

నిజామ్‌సాగర్ జలాశయంలో పరీక్షా నీటి నిల్వలు తగ్గిపోగా ఉండడంపట్ల ముఖ్యమంత్రి ఆందోళనవ్యక్తంచేసారు.

30పళ్ళ క్రితం ఈ రిజర్వాయర్లో 30 శతకోటి ఘనపుటడుగుల నీరునిల్వచేయగలిగారని రిజర్వాయర్ పూడిక పెరిగి వందువల్ల ఇప్పుడు 12శతకోటి ఘనపుటడుగులకు మించినీరు నిల్వఉండడం లేదని పూడిక ఈ విధంగా పెరగడం ఇదివరకు ఎన్నడూ లేదని ముఖ్యమంత్రి అన్నారు.

రిజర్వాయర్ నీటినిలువ తగ్గిపోవడం వల్ల వ్యవసాయరారునికి ఆతరువాత చక్కెర ఫ్యాక్టరీకి చివరకు ప్రభుత్వానికి నష్టం కలుగుతున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్ అల్కొహాల్ ఫ్యాక్టరీ రజతోత్సవాలను ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి నేడు ఇక్కడ పై విధంగా అన్నారు.

ఈ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు, కార్మికుల మధ్య సుహృద్భావ పూర్వకమైన సంబంధాలు నెలకొని ఉన్నందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. దేశంలో ఇతర ఫ్యాక్టరీలకు ఈ ఫ్యాక్టరీ ఆదర్శంగా తయారై నదవిఆయనఅన్నారు. రాష్ట్రంలో దాదాపు 48 పరిశ్రమలకు అవసరమైనఅల్కొహాల్ను ఈఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఆల్కోహాల్ ధరపైగల కంట్రోల్‌ను గురించిప్రస్తావించి,ఆల్కోహాల్ ధరపెంచాలని నిపుణులు సూచించారనీ, చక్కెర కంటె కూడా రెల్లుపునీరుకొరతగా ఉన్నదనీ రెల్లు పునీరుపై కంట్రోల్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు మరికొంత స్వేచ్ఛ ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు.

చక్కెరపై కంట్రోలుగురించిముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించారని ఈ విషయంలో గైకొన్న నిర్ణయాన్ని త్వరలో ప్రకటిస్తారని ఆయన చెప్పారు.

అల్కొహాల్ ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ కె. రావు ఈ ఫ్యాక్టరీ సాధించిన ప్రగతిని వివరించారు.

ఫ్యాక్టరీ ప్రధాన నిర్వాహక అధికారి శ్రీ జి.వి.యస్. మణి, ప్రొడక్షన్ మేనేజర్ ఈసభలో ప్రసంగించారు.

నక్సల్‌బారీలో పోలీసు బలాలు రెట్టింపు

తీవ్రవాదులను ప్రజలనుండి వేరుచేసే చర్యలు ప్రారంభం

సిలిగురి, జూలై 9 (పిటిఐ)

నక్సల్‌బారీలో శాంతి భద్రతల పునరుద్ధరణకై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమానికి అనుగుణంగా "తిరుగుబాటుదార్లను" ప్రజలనుండి వేరు చేయడానికై ప్రచారం తదితర చర్యలు ప్రారంభించినట్లు పోలీసుశాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

తీవ్రవాదులైన నాయకుల అరెస్టుకు పోలీసులు అవసరమైతే బలప్రయోగానికికూడా పూనుకొనగలరని ఆయన చెప్పారు.

నక్సల్‌బారీ ప్రాంతంలో నేడు అవాంఛనీయ సంఘటనలు జరిగినట్టు వార్తలు లేవు. ఈ ప్రాంతంలో నేడంతా శాంతివర్షం కురుస్తున్నది.

తిరుగుబాటుదార్ల పెడదను నిర్మూలించడానికై రాష్ట్రప్రభుత్వంఅదేశాలు అధారంగా స్థానిక పోలీసు అధికారులు ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

ప్రస్తుతం ఈ ప్రాంతంలో మూడు పోలీసు కాంపులు మాత్రమే కలవు. మరోమూడుక్యాంపులనుసెలకొల్పాలనీ, ప్రస్తుతం 15 వందల మంది సాయుధ పోలీసులను మాత్రమే ఈప్రాంతంలో నియమించారు. ఈసంఖ్యను రెట్టింపుచేసి 3 వేల మంది సాయుధ పోలీసులను ఈ ప్రాంతంలో నియమించాలనీ తీవ్రవాదులలో ముఖ్యులైన నాయకులనునిర్బంధించాలని పోలీసు అధికారులు నిర్ణయించారు.

అస్సామ్‌కొండప్రాంత సమస్యపై పరిష్కారం కుదరని స్థితి

న్యూఢిల్లీ, జూలై 9 (యుఎన్ఐ)

అస్సామ్ పునర్వ్యవస్థీకరణపై ఎట్టి పరిష్కారం కుదరకుండానే ఇక్కడ జరిగిన సమావేశం నేడు ముగిసింది.

అన్నిపక్షాలకూ ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని రూపొందించే నిమిత్తం అస్సామ్ నాయకులతో హోమ్‌మంత్రి శ్రీ చవాన్ ఏర్పాటు చేసిన ఈ సమావేశం నిష్ఫలప్రారంభమైనది.

కొండప్రాంతనాయకులకు, అస్సామ్‌లోని మిగతా ప్రాంతనాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పరిష్కారసాధనాకృషిని వచ్చనెలాఖరువరకూ కొనసాగించవలసినదిగా శ్రీ అశోక్ మెహతా నాయకత్వాన ఏర్పాటైన ఉపసంఘాన్ని కోరాలని చివరకు నేటి సమావేశంలో నిర్ణయించారు.

అసలు ఉపసంఘాన్నే భాయ్‌కాట్ చేయాలని అస్సామ్ కొండ ప్రాంత అఖిలపక్ష నాయకుడు నిర్ణయించారు. అయితే తమ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని ఆ ఉపసంఘంతో సహకరించవలసినదిగా శ్రీ చవాన్ విజ్ఞప్తి చేసారు.

పదకొండు మంది సభ్యులతోఏర్పడిన ఆఉపసంఘం నిన్నటి సమావేశంలోనే ఏర్పాటయింది.

పటాస్కార్ కమిషన్ సిఫార్సులు కేంద్రప్రభుత్వ ప్రతిపాదనలు కొండప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆ ప్రాంత అఖిలపక్ష నాయకుల అభ్యర్థన మొదలైన అంశాలన్నిటినీ కమిటీ పరిశీలిస్తుంది.

అసలు మొత్తం సమస్యను తిరిగి దొడ్డదృష్టితో కొండ ప్రాంత అఖిలపక్ష నాయకులు అసంతృప్తి ప్రకటించారు.

నేటి సమావేశం రెండు గంటలసేపు జరిగింది.

సభ్యులలో భిన్నాభిప్రాయాలు ప్రకటించిన కారణంగా తమ కమిటీ సత్ఫలితాలను సాధించలేక పోయినదని నేటి సమావేశంలో అశోక్ మెహతా చెప్పారు.

పటాస్కార్ కమిషన్ సిఫార్సులను మించి ఏ చర్యనైగోన్నా తమకు ఆమోదయోగ్యం కాదని అస్సామ్ కాంగ్రెస్ ప్రతినిధులు చెప్పినట్టు తెలుస్తున్నది. కొండ ప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే డౌన్యా అభ్యర్థన లనీ, ఫెడరల్ పద్ధతిలో అస్సామ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించాలనే కేంద్ర ప్రతిపాదనను అనుసరిస్తామనీ కొండ ప్రాంత అఖిలపక్ష నాయకులు చెప్పారు.

కేంద్రం తన ప్రతిపాదనలకు ఇంకా కట్టుబడేఉందని హోమ్‌మంత్రి శ్రీ చవాన్ నేటి సమావేశంలో చెప్పారు. ఆ ఫెడరల్ పద్ధతిలో అస్సామ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించాలనే కేంద్ర ప్రతిపాదనను అనుసరించాలని వారు కోరారు.

నేటి సమావేశంలో కూడా తీవ్రమైన విభేదాలు కనిపించడంతో అన్ని పక్షాలకూ ఆమోదయోగ్యమైన రాజీమార్గాన్ని సూచించే [illegible] అశోక్ మెహతా [illegible] కమిటీ పరిశీలిస్తుంది.

[illegible] ముఖ్యమంత్రి శ్రీ [illegible] పాల్గొంటారు.

ఎగువ సీలేరుప్రాజెక్టు స్థలంలో సబ్‌ట్రెజరీ

హైదరాబాదు జూలై 9 (ఎ.ఎన్.ఎస్)

విశాఖపట్నం జిల్లాలోని ఎగువసీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టుప్రాంతంలో సబ్‌ట్రజరీని కొత్తగా ఏర్పాటు చేసారు. జిల్లా ట్రెజరీ ఆఫీసర్ ఆధ్వర్యాన ఈ సబ్‌ట్రెజరీ పనిచేస్తుంది.

వరంగల్‌లో ఈయేడాది పోస్టు గ్రాడ్యుయేట్ విద్యా కేంద్రం స్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 9

వరంగల్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యా కేంద్రం ఈయేడాదినుండియే ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలిసినది.

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, సభ్యులు శ్రీ వాసుదేవరావు, పి. సరోజారెడ్డి నిన్న ఇక్కడ ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ జి.ఎస్. రెడ్డితో జరిపిన చర్చల పర్యవసానంగా ఈ విద్యా కేంద్రం స్థాపనకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్ల విషయంలో కొన్నినిర్ణయాలు గైకొన్నారు.

ఈ విద్యా కేంద్రాన్ని తొలుత హైదరాబాదులోనే ప్రారంభించాలనీ క్రమంగా శాశ్వత భవనాలను నిర్మించిన తరువాత వరంగల్‌కుతరలించాలనీ, కేంద్రానికి అవసరమైన పరికరాలు, హాస్టల్ సౌకర్యాలను ఉస్మానియా యూనివర్సిటీ సమకూర్చాలనీ, ప్రాంతీయ సంఘం ఇతర సహాయాన్ని సమకూర్చాలనీ ఈ సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేసారు.

ఫాతిమా జిన్నా మరణం

కరాచీ, జూలై 9 రాయిటర్

పాకిస్తాన్ స్రష్ట మహమ్మదలీ జిన్నా సోదరి ఫాతిమాజిన్నా నేడు నిద్రలో ఉండగానే గుండె ఆగిపోయి మరణించారని అధికారికంగా ప్రకటించారు.

ఆమె వయస్సు 74 సంవత్సరాలు.

ఫాతిమా జిన్నా తన సోదరునితో పాటు పాకిస్తాన్ ఏర్పాటుకై పని చేశారు. 1965 మార్చిలో అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలలో అన్నిప్రతిపక్షాల అభ్యర్థిగా అయూబ్ ఖాన్‌తో పోటీచేసి ఓడిపోయారు.

ఈ ఎన్నికలలో ఓటమి పొందిన తరువాత ఆమె రాజకీయాలనుండి వైదొలగి, ముస్లిం పసికుడుగల కొల్లోనూ, తన సోదరుని వర్ధంతి రోజు నాడూ సందేశాలు మాత్రం ఇస్తూ వచ్చారు.

పాకిస్తాన్ అధ్యక్షుడిని జాతీయఅసెంబ్లీకి, ప్రాంతీయ అసెంబ్లీకి ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఎలక్టరల్ కాలేజీలో గల కొందరికి మాత్రమే అవకాశమిచ్చే అయూబ్‌ఖాన్ ప్రాతినిధిక ప్రజాస్వామ్య పద్ధతిని ఆమె వ్యతిరేకించారు.

ఫాతిమా జిన్నా కరాచీలో జన్మించారు. జిన్నా ఆమెను కరాచీలోనూ, బొంబాయిలోనూ చదివించారు.

హాంగ్‌కాంగ్ పోలీసులతో చైనా అల్లరిమూక ఘర్షణ

ఒక కానిస్టేబుల్ మృతి: కాల్పులలో ఇద్దరు చైనీయుల మరణం

హాంగ్‌కాంగ్, జూలై 9 (రాయిటర్)

నగరం నడిబొడ్డు సమీపాన నేడు జరిగిన సంఘర్షణలలో ఒక పోలీసు ఇద్దరు చైనీయులు మరణించారు. నిన్నటి సరిహద్దు సంఘర్షణలలో ఐదుగురు పోలీసులు మరణించిన సంఘటన నుండి నగరం తేరుకొనకముందే ఈ ఘర్షణ జరిగింది.

నేటిరాత్రి చాలా ప్రొద్దుపోయినాక కూడా అల్లరిమూకలు హాంగ్‌కాంగ్ ఐలండ్ పై నున్న వాంఛాయినైట్‌క్లబ్ డిస్ట్రిక్టులో పోలీసులతో ఘర్షణ పడుతున్నారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు కూడా జరిపారు.

"హాంగ్‌కాంగ్ విముక్తం చేయాలి" "హాంగ్‌కాంగ్ పోలీసులు నశించాలి" అన్ననినాదాలు నగరంలోని గోడలపై కనిపించాయి.

హాంగ్‌కాంగ్ సెంట్రల్ డిస్ట్రిక్టుకు రెండు మైళ్ళ దూరంలో పలనే సుమారు 150 మందితో కూడిన అల్లరి మూక కరపత్రాలు పంచిపెట్టడాన్ని దర్యాప్తు చేయడానికై నిర్జీవళం ఆగినప్పుడు అల్లరి మూకలో ఒకరు ఇనుప కడ్డీతో కొట్టిన దెబ్బలవల్ల పోలీసు మరణించాడు.

పోలీసులపై అల్లరి మూక దాడి చేయగా జరిగిన కాల్పులలో ఇద్దరు చైనీయులు మరణించారు.

ఆ తరువాత ఉత్తర ప్రాంతంలో నున్న ఒక కమ్యూనిస్టుల దుకాణం నుండి దారిలో పోతున్న కాల్పుల రాళ్ళు రువ్వుతూండడంవల్ల పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. పోలీసులు ఈ దుకాణానికి చుట్టుపట్ల రోడ్లన్నిటినీ మూసివేసి దుకాణాన్ని ముట్టడించారు.

ఈ పరిస్థితి ఇలాఉండగా పాటాక్ కోక్ అనే చిన్న పల్లెటూరువద్ద సరిహద్దు నానుకొనిఉన్న చైనా మెషిన్ గన్‌లను గూర్చా నైనికులు ఎదుర్కొన్నారు.

కమ్యూనిస్టుల దుకాణానికిసుమారు 60 గజాల దూరంలో నున్న ఒక మితవాద వార్తాప్రతిక భవనం వెలుపల నున్న ఒకకారుకు అల్లరిమూక నిప్పుపెట్టినట్టు తెలిసింది.

ఒకజన్నుకుకూడా ఈఅల్లరిమూక నిప్పుపెట్టింది.అగ్నిమాపకదళం మంటలను ఆర్పివేసింది.

రెక్కలు ముడువడానికి వీలుకలిగిన కొత్తరకం సోవియట్ యుద్ధ విమానం

మాస్కో, జూలై 9 (ఎ. పి.)

సైనిక కార్యకలాపాలకు ఉపయోగపడే కొత్త మూనావిమానాలను నిర్మించడంలో సోవియట్ వైమానిక దళం సాధించిన మరోరెండు విజయాలను నేడుప్రదర్శించారు. వాటిలోఒకటి ముడవడానికి వీలైనట్టి రెక్కలు కలిగిన జెట్ ఫైటర్ విమానం; రెండవది హెలికాప్టర్‌వలె నిటారుగా ఆకాశంలోకి ఎగరడానికి, కిందకు దిగడానికి వీలయిన జెట్ ఫైటర్ విమానం.

నేడిక్కడ జరిగిన విమానాల ప్రదర్శనలో ఈకొత్త విమానాలను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనం ఆకేళ్ళతర్వాత కొలిసాగా జరగుతున్నది. ఈ సంవత్సరంలో ఏర్పాటైన ఉత్సవానికి వచ్చిన వారిలో సోవియట్ గగనయోధులు, విదేశీయులు [illegible]

[illegible] మూనాను ఫైటర్‌తో కలసి సమష్టిగా తయారు చేయదలచిన ప్రతిపాదనను ఫ్రాన్స్ విరమించుకొన్న, నాలుగు రోజుల తర్వాత, సోవియట్ విమానాన్ని ప్రదర్శించారు.

ఇదే సమూనాను పోలిన ఎఫ్-111 అనే అమెరికన్ విమానాలను వచ్చే సంవత్సరంలోగా వియత్నామ్ యుద్ధంలో ప్రవేశపెట్టగలరని భావిస్తున్నారు.

విమానం ఆకాశంలోకి ఎగురునపుడు ఒడుదుడుకులు లేకుండా ఉండేనిమిత్తం రెక్కలనుచాచడానికీ, ఎక్కువవేగంతో ప్రయాణం చేయదలచినపుడులోకి రెక్కలను ముడుచు కొనడానికి వీలుగాఉండడమే ఈ విమానం ప్రత్యేకత.

సోవియట్ యూనియన్ నిర్మించిన కొత్త విమానం ఇతర రకాల విమానాలన్నిటికన్న ఎదవు తక్కువ. ఈ ముడుచుకొనే రెక్కల విమానం [illegible] విమానాలు ప్రపంచంలో మరే దేశంలోనులేవని చెప్పారు.

ఈ విమానం శబ్దధ్వనులు రెండింతలు ఎక్కువ వేగంతో పయనించగలదని మాస్కో రేడియో [illegible] కార్యక్రమంలో చెప్పారు. యుద్ధవిమానాలను అటకాయించడానికి బాంబులను క్షిపణులను రవాణా చేయడానికి ఈ విమానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

సోవియట్ విప్లవం 50 వ వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటైన విమానాల ప్రదర్శనలో, ఇతర రకాల విమానాలను, క్షిపణులను తీసుకోవడానికి, ఉపయోగించే యుద్ధవిమానాలను కూడా ప్రదర్శించారు.

సోవియట్ వైమానిక విభాగాధిపతి మార్షల్ కాన్‌స్టాంటిన్ వెర్షినిన్ ఈ సభలో ప్రసంగిస్తూ, ప్రపంచంలో ఏ ప్రదేశంలోనున్న లక్ష్యాన్నైనా అయినా అణ్వస్త్రాల మెరుపుదాడి చేయడానికి అవసరమైన ఖండాంతర క్షిపణులను ప్రయోగించడానికి ఉపయోగకరమైన విమానాలు సోవియట్ యూనియన్‌కు ఉన్నాయని చెప్పడించారు.

ఈజిప్టు, ఇజ్రాయిల్ ఫిర్యాదులపై భద్రతామండలి పరిశీలన

యుద్ధ విరమణ ఉల్లంఘనలపై ఇరు దేశాల పరస్పర ఆరోపణలు

ఐక్యరాజ్యసమితి జూలై 9 (పి.టి.ఐ)

పోర్ట్ సయ్యద్ ప్రాంతంలో నిన్న యుద్ధవిరమణ ఉల్లంఘనలకు ఎదుటి పక్షానిదే బాధ్యత అని ఈజిప్టు, ఇజ్రాయిల్ దేశాలు పరస్పర ఆరోపణలు చేసుకున్నాయి.

ఉభయదేశాల ప్రతినిధుల ప్రసంగాల అనంతరం భద్రతామండలి అత్యవసర సమావేశం గతరాత్రి వాయిదా పడినది. ఆ ఉభయదేశాల అభ్యర్థనపై గతరాత్రి భద్రతామండలి సమావేశం జరిగింది.

యుద్ధవిరమణను ఉల్లంఘించి, ఐక్య అరబ్ రిపబ్లిక్ సైనిక స్థావరాలపైన పారాసివానిక ప్రాంతాలపైన బాంబులు వేయడంద్వారా యుద్ధవిస్తరణకు ఇజ్రాయిల్ యత్నించినదని ఈజిప్టు ప్రతినిధి అల్‌కోని గతరాత్రి భద్రతామండలిలో ప్రసంగిస్తూ విమర్శించారు.

అమెరికా తదితర నత్రిమ దేశాల నుండి భారీయెత్తున సైనిక సహాయం లభించడంతో దురాక్రమణ ఫలితాల నిర్మూలనా చర్యలు గైకొనడంలో నమితి ఐక్యరబ్ అసెంబ్లీ విఫలం కావడంలో ఇజ్రాయిల్‌కు ప్రోత్సాహం లభించినదనికూడా ఆయన అన్నారు.

యుద్ధవిరమణ అమలు జరగాలనే తమ ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నదనీ, అయితే ఐక్యఅరబ్ రిపబ్లిక్ సంఘటనలను సృష్టిస్తున్నదని ఇజ్రాయిల్ ప్రతినిధి రాఫాల్ ఆరోపించారు.

ఉభయ దేశాల ఫిర్యాదుల పరిశీలన ఆరంభించడానికి పూర్వం సభా కార్యక్రమ నిర్వహణ విధానంపై గంటకు పైగా భద్రతా మండలిలో వాదోపవాదాలు జరిగాయి. చర్చనీయాంశంపై ఉత్పన్నమైన ఆ విభేదాలు భారత ప్రతినిధి సూచించిన రాజీ మార్గంతో సమసి పోయాయి. ఆ రాజీ సూత్రాలన్నిదేశాలూ అంగీకరించాయి

భద్రతా మండలి పరిశీలన కేవలం యుద్ధవిరమణ ఉల్లంఘనలకే పరిమితం కాకూడదనీ, మొత్తం సమస్యపై చర్చజరగాలనీ సోవియట్ ప్రతినిధి చెప్పడంతో ఆ వాదోపవాదాలు ప్రారంభమైనాయి. పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి మూలాలను సూచించే తీర్మానంపై రష్యా, బ్రిటన్ అమెరికా, అరబ్ దేశాల మధ్య పట్టుదల సాగుతున్న చర్చలకారణంగా మొత్తం సమస్య గురించి భద్రతామండలి పరిశీలించడం సాధ్యమవదని సోవియట్ ప్రతినిధి వాదించారు.

సమితి ఐక్యరబ్ అసెంబ్లీలో రాజీ తీర్మాన ప్రతిపాదనకు యిత్వాలు జరిగినదున్న విషయంపాఠకులకువిదితమే.

భద్రతా మండలి సమావేశాలకు ఈనెలఅధ్యక్షత వహించేఫ్రెంచియా ప్రతినిధిమార్కోస్ [illegible] యా శాస్త్రి [illegible] సమావేశంలో భద్రతామండలి పరిశీలన అంశాలే దారిలో ఉన్నాయి.

దారిలో సోవియట్ ప్రతినిధి ఫెడరెంకో అభ్యంతరం తెలిపారు. ఈ అభ్యర్థనపై [illegible] ఈజిప్టు ఫిర్యాదుపై చర్చ జరగాలని ఆయన వాదించారు.

తమపై ఇజ్రాయిల్ దళాలు దాడి చేస్తున్నాయని ఈజిప్టు ఫిర్యాదు [illegible] యాన్ [illegible] ప్రతినిధి [illegible] సూచించడంతోనే [illegible] గమనిస్తోందనీ [illegible]

[illegible] మండలి [illegible] అభ్యర్థనపై [illegible] పరిశీలన [illegible] రాజీనామా [illegible]

10వేల రూపాయిల లంచానికోరిన మంత్రి

న్యూఢిల్లీ, జూలై 9 (యు.ఎన్.ఐ)

మంత్రుల ఆఫీసు గదులు, నివాస గృహాల ఖర్చులు, ఇతర అట్టహాసాలపై జరిగే వ్యయంలో కోత కొందరు స్టేట్ మంత్రులకు ప్రత్యక్షంగా వర్తించినట్టు చెబుతున్నారు.

ఒకానొక స్టేట్ మంత్రి పదివేల రూపాయిలు ఖరీదు చేసే తివాసీ కావాలని కోరగా ఆ అభ్యర్థనను తోసివుచ్చారు.

తనకు అదనపు నిల్వబంది నివ్వాలని మరొక మంత్రి చేసిన విజ్ఞప్తిని తిరస్కరించారు.

మంత్రులపై జరిగే వ్యయం వీలయినంత తక్కువగా ఉండాలని సూచిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆర్థిక మంత్రిత్వశాఖకు లేఖ వ్రాసినట్టు చెబుతున్నారు. అందువల్ల, పైన పేర్కొన్నట్టి అభ్యర్థనలను ఆర్థిక మంత్రిత్వశాఖ తిరస్కరించినది.

ఈ ఏడాది వేసవి కాలం ప్రారంభంలో వివిధ మంత్రిత్వ శాఖలలో 1969 ఎయిర్ కండిషనింగ్ యంత్రాలు పనిచేస్తున్నట్టు అధికారికంగా సేకరించిన వివరాలనుబట్టి తెలుస్తున్నది. వాటివిలువ దాదాపు 10 లక్షల రూపాయలు.

వివరాలను సేకరిస్తున్న కాలంలోనే మరో 153 ఎయిర్‌కండిషనింగ్ యంత్రాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చినట్టు నిర్మాణ కార్యక్రమాలు, గృహవసతి, సరఫరా విషయాల మంత్రిత్వ శాఖకు సమాచారం తెలియచేసారు.

రష్యా నౌకాదళ నౌకలు నేడే ఈజిప్టు చేరిక

మాస్కో, జూలై 9 (ఎ.ఎఫ్.ప)

సోవియట్ నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలు ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ ఆహ్వానంపై పోర్ట్ సయీద్, అలెగ్జాండ్రియా రేవులను సందర్శించే నిమిత్తం రేపు వెళ్ళనున్నట్టు టాస్ వార్తా సంస్థ నేడిక్కడ వెల్లడించింది.

జపాన్ బొగ్గుగని ప్రమాదంలో 20మంది చిక్కుపడిన స్థితి

టోక్యో, జూలై 9 (యు. పి. ఐ.)

జపాన్ ఉత్తరప్రాంతంలోని ఒక బొగ్గుగనిలో నేడు సంభవించిన ప్రమాదంలో 20మంది కార్మికులు భూగర్భంలో చిక్కుపడి పోయారు. ఒక కార్మికుడు మరణించాడు.

కౌన్సిల్ ఎన్నికలలో యు.పి. ఐక్యసంఘటన అభ్యర్థుల పరాజయం

లక్నో, జూలై 9 (పి.టి.ఐ)

ఉత్తర ప్రదేశ్ శాసనమండలిలో మూడు స్థానాలకు, రాజ్యసభలో ఒక స్థానానికి జరిగిన ఎన్నికలలో అధికార పక్షమైన సంయుక్తవిధాయకదళ్ అభ్యర్థులు యావన్మందీ వోడిపోయారు. శాసనసభలో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఈ నాలుగు స్థానాలను గెలుచుకొన్నారు.

వోడిపోయిన అభ్యర్థులలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ మాన్‌సింగ్ వర్మ ఒకరు. ఆయనకు అసెంబ్లీ లేదా కౌన్సిల్ సభ్యత్వం లేకపోయినందున, రెండు నెలల లోగా ఏదో ఒక నియోజకవర్గం నుండి ఎన్నిక కావలసిఉన్నది.

శాసనసభలో 218 మంది సభ్యులు తమపక్షాన ఉన్నారని సంయుక్తవిధాయకదళ్ చెబుతున్నది. శాసనసభలో మొత్తం స్థానాలసంఖ్య 425.

శాసనమండలి స్థానానికి శ్రీ మాన్‌సింగ్ వర్మతో పోటీపడిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వ్యాసలాల్ మల్హోత్రా 48 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఎస్. ఎస్. పి. కాంగ్రెస్ సభ్యుల ఘర్షణ

[illegible] రాష్ట్ర [illegible] ఉత్తర ప్రదేశ్ [illegible] మూడు స్థానాలకు [illegible] ఎస్. ఎస్. పి. [illegible] రాయ్, [illegible] శ్రీ [illegible] రాత్ నారాయణకు మధ్య వాగ్వివాదం ముదరగా కాంగ్రెస్ సభ్యులపై కుర్చీలు, పాదరక్షలు విసురుకోవడంతో ఘర్షణ సంభవించినది.

నైజీరియాలో తూర్పు ప్రాంతంలో ఫెడరల్ బలాల విజృంభణ

లాగోస్, జూలై 9 (రాయిటర్)

నైజీరియాలో తిరుగుబాటు జరిపిన తూర్పు ప్రాంతాన్ని స్వాధీన పరుచుకోవటానికై ఫెడరల్ ప్రభుత్వబలాలు తీవ్ర పోరాటం సాగిస్తున్నాయి.

పాలస్తీనా అరబ్‌లతో సంధి చేసుకోగలమని ఇజ్రాయిల్ హెచ్చరిక

జెరూసలెం, జూలై 9 (యుఎన్ఐ)

[illegible] రాజ్యాలు నిర్లక్ష్యంచేసే పక్షంలో పాలస్తీనా అరబ్‌లతో [illegible] కారం కుదుర్చుకోగలమని ఇజ్రాయిల్ [illegible] యాగల్ అలాన్ [illegible]

లైఫ్ ఇనూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 1956 చట్టం ప్రకారం స్థాపితమైనది)

హైదరాబాదు డివిజనల్ ఆఫీస్

పేట, కర్నూల్ 40 మాడాం కెంకయ్య ఫ్యాక్టరీకి ఎదురుగా నివసిస్తున్న శ్రీ పి. ఎస్. వరదాచారి పమాత్రె శ్రీమతి పలవాడ శ్రీనివాస సౌందర్ పేర పై కార్యాలయంచే యిచ్చిన జీవిత భీమా పాలసీ నెంబరు 12700150 పోయినట్లు భావించి ఈ తేదీ నుండి మానం రోజులలోపు అభ్యంతరాలు అందని యెడల డూప్లికేట్ పాలసీ యిచ్చెదమని నోటీసు యివ్వబడినది.

(సం) ఎస్. హోండి
డివిజనల్ మేనేజర్

స్థలం: హైదరాబాద్
తేది: 10-7-67

(ఆర్-5289)

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, ఈజిల్లాలోని అబ్కారీ (కల్లు మరియు సారాయి) దుకాణములు, 1967-68 (1377F) సంవత్సరములకు అబ్కారీ చట్టరీత్యా తేదీ 17-7-1967 నుండి 20-7-1967వరకు కౌన్సిల్ నిజామాబాద్‌లో వేలం జేయబడగలవు.

ఈ వేలములో పాల్గొనదలచినవారు మొహర్రం అబ్కారీ కార్యాలయము నుండి కావలసిన వివరములు తెలిసికొనగలరు.

ఆర్. ఆర్. అరజ
మొహర్రం అబ్కారీ
నిజామాబాద్ జిల్లా

కొప్పవేలం అమ్మకం

పూనా బిఎబి, హెడ్ క్వార్టర్స్ ఎస్ సూచన ప్రకారం సిఐడి దేహూ రోడ్ బిల్డింగ్‌లో 1967 జూలై 17,18,19 తేదీలు ఉదయం 10 గంటలకుతెలెగాంద్ బాదె- మిన్ వేనియస్ సాల్వేజ్‌స్టోర్స్ ఆర్డినెన్స్ డిపో, సాల్వేజ్‌శాఖలలో జూలై 24,25,26 తేదీలు ఉదయం 10 గంటలకు ఎక్కువగావున్న ఎంబెస్వేర్స్ కాంబౌడి ఎస్‌డి సూచనల ప్రకారం పూనా-3, కిర్కీ, జి ఇ ఇయం స్టోర్ యార్డ్‌లో 18 వ తేదీ ఉదయం 10-30 లకు డి.సి సీలింగ్ వంకాలు, అకేరకాల స్క్రీన్స్. దెహూరోడ్ ఇఎఎ లో 19వ తేదీ సాయంత్రం 3-30కు ఎలక్ట్రిక్ ఫ్యాన్స్ ఫింట్టింగులు (200 ఎమ్‌టి) అండ్ ఫెపాబ్‌స్ట్రక్చర్ (78 ఎంటి) నలుపు మడతల షీట్లు 51 సంఖ్య. దెహూసైడింగ్ సిఐడిలో 28వ తేదీ ఉదయం 9-00 గంటలకు 300 బాటిల్లలో ద్ద మొత్తాలలోగల ఎమ్‌టి స్పేర్స్. వివరాలకు సంప్రదించండి: శంకర్ రామ్ సుందర్ అండ్ బ్రదర్స్. పూనా-1. (ఫోన్: 23508 గ్రామ్స్‌ఫర్నిషర్స్.

దగ్గు, జలుబు మిమ్మల్ని వీర్పపరుస్తాయి...

వాటర్‌బరీస్ కాంపౌండ్
ఎల్లి లేబిల్

ఉపశమనముతో సహా రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది!

జలము మరియు ఆరోగ్యమునకు
వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి!

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్

WH-3233

వేతనాల స్తంభనకై మొండిగా యత్నిస్తే దేశంలో అల్లకల్లోలం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నంబూద్రిపాద్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 9 (యు.ఎన్.ఐ)

వేతనాలను, ధరలను స్తంభింపజేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా పట్టుబడితే దేశంలో అల్లకల్లోలం చెలరేగి సర్వ నాశనం జరుగుతుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ నిన్న చెప్పారు.

కేరళకులబయలు దేరడానికిముందు విలేఖరులతో మాట్లాడుతూ, ప్రణాళికా రచనకు సంబంధించినమూల సమస్యలను పరిశీలించనందువల్ల ముఖ్యమంత్రుల సమావేశం చెప్పుకో దగిన ఫలితమేదీ సాధించలేదని ఆయన అన్నారు.

ప్రణాళికా రచనకు సంబంధించిన ప్రధాన సమస్యలను పరిశీలించ వంతవరకు ఇటువంటి మంత్రుల సమావేశం వల్ల ఏ ప్రయోజనమూ ఒన గూడదని ఆయన అన్నారు.

దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్నది. రెండవ సంవత్సరంలో కూడా పంచవర్ష ప్రణాళికకు తుది రూపమివ్వడం జరగలేదంటే ప్రస్తుత ప్రణాళికారచనా విధానంలోనే ఏదో ప్రధాన లోపం ఉన్నది అని ఆయన అన్నారు.

ప్రణాళికారచనా విధానాలను సవరిస్తూ, ఈ వ్యవస్థను పునర్నిర్మించాలని సూచిస్తూ ప్రధానికి 10 పేజీల పత్రం సమర్పించానని ఆయన చెప్పారు.

గజేంద్రగడ్‌కర్ సిఫార్సుల ననుసరించి కేంద్రప్రభుత్వోద్యోగుల కరువు భత్యం పెంచరాదని ఈ సమావేశంలో రాష్ట్రాలు కోరాయి. లేకపోతే తాము కూడా కేంద్రాన్ని అనుసరించక తప్పదని రాష్ట్రాలు చెప్పాయి.

రాష్ట్రాలకు తగినన్ని ఆర్థికవనరులు లేకపోతే కేంద్రాన్ని అనుసరించనవసరంలేదని కేంద్రం అభిప్రాయం.

కరవుభత్యం పెంచడంలో కేంద్రమే నిగ్రహం చూపలేకపోతే, రాష్ట్రాలకు కూడా అది సాధ్యం కాదనీ, అందువల్ల రాష్ట్రాలపై పడే అదనపు భారాన్ని కేంద్రం తప్పక భరించాలని ఆయన అన్నారు.

వేతనాల స్తంభనను కేంద్రం అమలు చేయగలదని తాను నమ్మడం లేదని, ఒకవేళ కేంద్రం అందుకు కృత నిశ్చయంతో పని చేస్తే, రాష్ట్రాలు దానిని అనుసరిస్తే దేశంలో అల్లకల్లోలం చెలరేగి సర్వనాశనం అవుతుందని ఆయన అన్నారు.

ఆ కల్లోలాన్ని కేంద్రం, రాష్ట్రాలు కలసికట్టుగా పనిచేసి, సర్వ శక్తులను కేంద్రీకరించినా అదుపు చేయలేవని కూడా ఆయన అన్నారు.

వేతనాల స్తంభన తలంపే లేదని చరణ్ సింగ్ ప్రకటన

వేతనాలను స్తంభింపజేయాలన్న తలంపే తన మంత్రివర్గానికి లేదని, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే చేసిన ప్రకటన వాస్తవాలు తెలియకుండాచేసినదేనని, తమ మంత్రివర్గంలో ప్రస్తుతం విభేదాలేమీలేవని, ఇకముందు కూడా ఉండబోవని యు. పి. ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ ప్రకటించారు.

ఆంధ్రా యునివర్సిటి బి. టెక్ ఫలితాలు

WALTAIR, July 7

The following is the provisional list of Register Numbers of successful candidates at the B.Tech. (Chemical Engineering) examinations held in April, 1967.

Passed in First Class with Distinction: 284 289 290 294 306 and 312.

Passed in First Class: 268 70 71 73 74 75 76 77 78 81 82 83 85 87 88 91 92 93 96 97 300 01 05 10 11 and 16.

Passed in Second Class: 269 72 79 95 98 304 and 307.

Passed in Technical Report Writing Cost Accounts: 286 99 303 08 09 13 and 15.

Passed in Fluid Flow and Heat Transfer: 286 99 303 08 09 13 15 and 19.

Passed in Diffusional Operation: 286 99 303 08 09 and 15.

Passed in Applied Reaction Kinetics and Thermodynamics: 286 99 303 08 13 15 19 and 20.

Passed in Instrumentation and Electronics: 286 99 303 08 09 13 15 18 19 21 22 23 and 25.

Passed in Unit Process in Organic Synthesis: 286 99 303 08 13 15 and 19.

Passed in Nuclear Reactor Material Technology: 303 09 and 13.

Passed in Mathematics VIII: 286 99 308 13 15 17 19 and 24.

All the candidates appeared for the examination passed in Practicals and Oral and Home paper.

The results of the candidates with register numbers 280 and 302 will be announced later.

M.A. DEGREE EXAM.

The following is the provisional list of register numbers of successful candidates at the undermentioned examinations held in April-May, 1967.

BRANCH V — POLITICS PREVIOUS

Passed: 148 49 50 51 52 53 55 56 57 58 59 60 61 62 63 64 66 68 69 70 71 75 78 79 83 86 89 91 and 92.

FINAL

First Class: 788 and 96.

Second Class: 794 98 99 803 04 05 07 09 and 11.

Third Class: 789 90 91 92 95 97 800 01 06 08 and 10.

The results of the candidates with register numbers 793 and 802 will be announced later.

BRANCH VI — PUBLIC ADMINISTRATION PREVIOUS

200 01 02 03 04 05 06 08 10-A 11 12 16 and 17-A.

The results of the candidates with register numbers 207 209 and 215 will be announced later.

FINAL

First Class: Nil.

Second Class: 814 18 19 20 21 22 and 25.

Third Class: 813 15-A 16 17 and 23.

The result of the candidate with register number 824 will be announced later.

M.A. SOCIOLOGY (FINAL)

First Class: 1054 only.

Second Class: 1046 47 52 53 and 55.

Third Class: 1048 49 50 and 51.

SOCIAL WORK (PREVIOUS)

Passed in whole examinations: 701 02 03 04 05 06 07 08 09 12 13 14 15 16 17 and 18.

Passed in Group I: 720 and 721

Passed in Group II: 711 720 and 722.

Passed in Field Work: 710 and 711 only.

FINAL.

First Class: Nil.

Second Class: 1019 22 23 24 25 26 29 30 32 33 34 36 38 and 39.

Third Class: 1018 20 21 27 28 31 35 and 37.

Passed in Group III: 1040 and41

Passed in Group VI: 1040 and 41

M.Sc. BRANCH-II CHEMISTRY — PREVIOUS

Passed: 160 61 62 65 66 69 70 71 72 73 74 75 78 81 85 88 93 and 97.

Passed in German: 160 61 66 73 74 87 and 90.

The results of the candidates with register numbers 163 167 168 180 186 191 and 194 will be announced later.

B.Sc. (SPECIAL)

AT THE END OF I YEAR SECTION-I

Passed in Second Language: 1 only.

SECTION-II

Passed in Chemistry (Main): Nil.

Passed in Mathematics (Subs.): 29 only.

Passed in Chemistry (Subs.): Nil.

AT THE END OF II YEAR

Passed in Mathematics (Main): 17 only.

Passed in Chemistry (Main): Nil.

Passed in Mathematics (Subs.): 4 and 30

Passed in Chemistry (Subs.): 4 7 13 and 14.

The results of the candidates in First Year and Second Year Physics (Main and Subsidiaries) will be announced later.

మద్రాసులోమురికివాడల స్థానే కొత్త ఇండ్ల నిర్మాణానికి పథకం

మద్రాసు, జూలై 9. (పి.టి.ఐ)

నగరంలోని మురికి వాడలను తొలగించి తడికెల గుడిసెలను తీసివేసి, వాటి స్థానే సక్రమమైన పథకాల ప్రకారం అస్బెస్టాస్ రేకులతో గాని, జింక్ రేకులతో గాని చిన్నచిన్న ఇళ్లు నిర్మించాలని మద్రాసు ప్రభుత్వంనిర్ణయించింది

నగరంలో అరువందల మురికి వాడలున్నాయి. వీటిస్థానేకొత్త ఇళ్ళవాడలు నిర్మించడానికి నాలుగేళ్ళకార్యక్రమం నిర్ణయమైంది. దీనికి ఒక కోటి రూపాయలుఖర్చవుతాయి.నగరంలోని మురికి వాడలలో అగ్ని ప్రమాదాలు సంభవించు సమయాలు 40 గుడిసెలు దగ్ధమై పోయాయి.

అగ్ని ప్రమాద బాధితులకు ప్రధాని విరాళం

మద్రాసునగరంలోని అగ్నిప్రమాద బాధితుల సహాయార్థమై ప్రధాని 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

ముఖ్యమంత్రి ఈ విషయాన్ని నేడు అసెంబ్లీలో ప్రకటించారు. ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి తాను పదివేల రూపాయలకు పైగా ఇస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇంతవరకు వివిధ వ్యాపార సంస్థలు శాసన సభ్యులు, తదితరుల నుండి 2.5 లక్షలు విరాళంగా వచ్చాయని. ఇంకా విరాళాలు వస్తూనే ఉన్నాయని ఆయన చెప్పారు.

ఒరో 40 గుడిసెలు దగ్ధం

మద్రాసు నగరంలోని దక్షిణ భాగంలోనున్న మురికి వాడలలో నిన్న అర్ధరాత్రి మరో నలుగు చోట్ల అగ్నిప్రమాదాలు సంభవించి సుమారు 40 గుడిసెలు దగ్ధమై పోయాయి.

సారథి స్టుడియోస్‌లో గత 6వ తేదిన మధు పిక్చర్స్ వారి నాలుగవ చిత్రి నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగిన దృశ్యం

తిరిగి శిస్తు పెంచడం రైతులను రెచ్చగొట్టడమే

తీవ్ర ప్రతిఘటన తప్పదని అసెంబ్లీ చర్చలో ప్రభుత్వానికి లచ్చన్న హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 9

భూమిశిస్తును మళ్లీ పెంచడానికి రైతులు ఎంతమాత్రమూ అనుమతించబోరని ప్రభుత్వాన్ని హెచ్చరించడం, భూసంస్కరణలనుఅమలు పరచనందుకు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించడం రెవిన్యూ శాఖ పద్దులపై నిన్న అసెంబ్లీ అసంపూర్తిగా జరిపిన చర్చలో ప్రధానాంశాలు.

ఈ పద్దులపై తిరిగి రేపు చర్చ కొనసాగుతుంది.

శ్రీ గొతులచ్చన్న (జెముెఖంట్) చర్చన, ప్రారంభిస్తూ, భూమిశిస్తును పెంచించాలన్న యత్నాన్ని ప్రభుత్వం కొనసాగించినట్లయితే ప్రజలుతీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారుతొందరపడి నిర్ణయాలు తీసుకొని, పరిస్థితిని విషమింపచేయవద్దనీ, ప్రత్యక్షచర్యకు పూనుకొనేవిధంగా రైతులను రెచ్చగొట్టవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

అదనపు భూమిశిస్తు చట్టంలో మూడు సెక్షన్లు చెల్లనేరవని మాత్రమే సుప్రీంకోర్టు ప్రకటించినదే కాని చట్టం యావత్తు చెల్లనేరదనీ చెప్పలేదనీ, ఆ చట్టంలోని తక్కిన ఏడుసెక్షన్లూ ఉన్నట్లేనని శ్రీ లచ్చన్న చెప్పారు. భూమిశిస్తుకు సంబంధించిన అసలు చట్టంక్రింద శిస్తు వసూలు చేయవచ్చునన్న ప్రభుత్వ అభిప్రాయాన్ని శ్రీ లచ్చన్న వ్యతిరేకిస్తూ, అదనపుశిస్తు చట్టంలోని 10వ సెక్షన్ ప్రకారం అంతకుముందు అమలులో ఉన్న భూమిశిస్తు చట్టాలు అన్నీ రద్దు అయినవని చెప్పారు. రద్దు కాబడిన చట్టాల క్రింద శిస్తు హెచ్చింపునకు ప్రభుత్వం యత్నించరాదని చెబుతూ, ప్రజాభిప్రాయాన్ని శాసనరూపం చేయకుండా ప్రభుత్వం తన సంకల్పాన్ని కార్యరూపంలో పెట్టినట్లయితే, ప్రజలు ఉదాసీనంగా ఉండబోరనీ, ప్రభుత్వ యత్నాన్ని తాము కొనసాగనివ్వబోమని ప్రతిపక్ష నాయకుడు విస్పష్టంగా ప్రకటించారు.

శిస్తులను పెంచడానికిబదులు, కేంద్రం సమ్మలలో తన వాటా రాబట్టుకొనడానికి ప్రభుత్వం యోచించాలని ఆయన సూచించారు.

భూమి శిస్తు రద్దుకు 1950 సంవత్సరంలో కాంగ్రెస్ మహాసభ వాగ్దానం చేసినదని పేర్కొంటూ, కాంగ్రెస్‌అట్టి వాగ్దానం చేయలేదని అనకలిగే కాంగ్రెస్ వారులు ఎవరైనా ఉన్నారా అని శ్రీ లచ్చన్న ప్రశ్నించారు.

అదనపు శిస్తు రూపంలో వసూలు చేసిన 25కోట్ల రూపాయలను ప్రభుత్వం తిరిగి చెల్లించవలసి ఉన్నదనీ, ఈ మొత్తాన్ని తిరిగిచెల్లించడానికి ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అనుమతించదు కాబట్టి, ఈ బాకీలను మాఫీ చేస్తూ శాసనం నిర్మించాలని సూచిస్తున్నానని శ్రీ లచ్చన్నచెప్పారు. అట్టిశాసనాన్ని తాము జలపరచ గలమని చెప్పారు.

గ్రామాధికారుల వంశ పారంపర్య హక్కు సమస్య పరిష్కారంకానందుకు ఆయన విమర్శించారు. ఎస్టేటుజమీందార్లు పరచినపుడు, పరిహారంచెల్లింపు గురించి ప్రభుత్వం హామీఇచ్చినప్పటికీ,గత ఉన్న ఇరవై సంవత్సరాలలోపరిహారం చెల్లించనేలేదని ప్రతిపక్ష నాయకుడు పేర్కొన్నారు.

బంజర్లు ఒప్పందంలో ప్రభుత్వం విఫలమైనదని ఆయన విమర్శించారు.

భూమి సేకరణ కార్యక్రమంలో అధికారులు బక్కరైతులను పీడిస్తున్నారని శ్రీ కారుకం జిల్లాలోని కరపాడు గ్రామంనుండి ఈ విషయమై ఫిర్యాదులు తనకు అందినవని శ్రీ లచ్చన్న చెప్పారు.

ఆహారోత్పత్తిని అధికం చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ చెప్పుకోదగిన పని సిద్ధమవుతోంది. అనీ, భూమిశిస్తు రద్దుపనిలోనే దేశానికంతటికీ ఆదర్శప్రాయం అవగల్గేలా ఆంధ్రప్రభుత్వం కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు కనిపిస్తున్నదని శ్రీ టి. వాగిరెడ్డి (అతి కమ్యూ) అన్నారు. ఇతర రాష్ట్రాలలో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వ్యవసాయోత్పత్తి పెంపొందుతుండగా, మన రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి సంతృప్తికరంగాలేదని అన్నారు.

వ్యవసాయ రంగం అభివృద్ధికి కీలకమైన, భూసంస్కరణలను ప్రభుత్వం అమలుపరచనందుకు ఆయన విమర్శించారు. భూసంస్కరణల విషయంలో సంతృప్తికరమైన అభివృద్ధి సాధించిట్టు రెవెన్యూ మంత్రి ప్రసంగంలో చేసిన ప్రకటనను శ్రీ వాగిరెడ్డి వ్యతిరేకించారు. బంజర్లు పంపిణీ చేసిన రైతులకు తగిన రక్షణ కల్పించలేదనీ, పట్టాలు ఇచ్చిన వారికి భూమి స్వాధీనం కాలేదనీ, అక్రమ ఆక్రమణలు యథాతథంగా ఉన్నవని ఆయన చెప్పారు.

సక్రమ పద్ధతిలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరగాలని శ్రీ వి.సి. కేశవరావు (కాం) కోరారు. ఒంగోలు కేంద్రస్థానంగా కొత్తజిల్లా ఒకటి ఏర్పడాలని సూచించారు. రైతులకుపట్టాలు ఇవ్వాలనీ, సహకార వ్యవసాయంపట్ల ప్రభుత్వం శ్రద్ధవహించడంలేదని ఆయన అన్నారు.

జిల్లాకలెక్టర్లకు రెవిన్యూ విషయాలలో పూర్తిపరిజ్ఞానం లేదనీ, వారికి ప్రత్యేకశిక్షణ ఇవ్వాలని శ్రీ ఎ. మాధవరావు (జనసంఘం) చెప్పారు.

కాలయాపనలేకుండా ఉమ్మడిపట్టాలను విభజించాలని శ్రీ సోమేశ్వరరావు (కాం) కోరారు.

రెవెన్యూశాఖ అంటే రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ల రాజ్యంగాఉన్నదని శ్రీ పోతుల గున్నయ్య (కాం) అభివర్ణించారు. ఒక్క రైతులను, అమాయకులను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు నానా బాధలు పెడుతూరనీ, వారు ప్రతిపాదనలు పంపినా కలెక్టర్లు ఆమోద ముద్ర వేస్తుంటారని సభ్యుడు ఆరోపించారు. శిస్తు వసూలులో స్త్రీలవద్ద నుండి బలవంతంగా మంగళసూత్రాన్ని లాగివేశారన్నా లేక ఆభరణాలకుబంజరు భూములు పంచిపెట్టారన్నా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లే కారకులన్న శ్రీ గున్నయ్య విమర్శను రెవిన్యూ మంత్రి వ్యతిరేకించగా, శ్రీ గున్నయ్య చెబుతున్నదియథార్థమేనని ప్రతిపక్ష సభ్యులు పలువురు సమర్థించారు. జిల్లాలో కలెక్టర్లు గట్టి పర్యవేక్షణ జరిపే ఏర్పాటు ఉండాలని శ్రీ గున్నయ్య సూచించారు.

పంచాంగం

సోమవారం జూలై 10

స్వస్తి శ్రీ చాంద్రమాన ప్లవంగ నామ సంవత్సర ఆషాఢ శుద్ధ తదియ సాయంత్రం గం 6-36 నిం.ల వరకు. తదుపరి చవితి ఆశ్లేష సాయంత్రం గం 6-16 నిం.ల వరకు తర్వాత మఘ శుద్ధ. ఉదయం గం 7-29 నిం.ల నుండి గం 9-01 నిం.ల వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ స్వీకృతులకూ గృహప్రవేశమునందు మార్పులకూ శుభము. ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

వ్యాపారరంగము- బంగారము, నూనెలు, నూనె గింజలూ బట్టలు, సిద్ధ యధాతథముగా నుండు. సు. ప్రతి, జనవరి ధర పెరుగును

ఖైదీల స్థితిగతులు మెరుగు పరచడానికి ప్రభుత్వం యోచన

జైళ్లశాఖ పద్దులపై అసెంబ్లీ చర్చకు సమాధానమిస్తూ మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 9

ఖైదీల స్థితిగతులను మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఒక ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని జైళ్ళ శాఖ మంత్రి శ్రీ యం. ఇబ్రాహీమ్‌అలీ అన్సారీ నిన్న అసెంబ్లీలో తెలిపారు.

స్వాతంత్ర్యం లభించిన అనంతరం ఖైదీల స్థితిగతులు చాలా మెరుగైనాయని జైళ్ల శాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

ఖైదీలకు ప్రతికలు సరఫరా అవుతున్నాయి. జైళ్ళలో పాఠశాలలను కూడా ఏర్పాటు చేశారు వినోదాలకు సౌకర్యాలు ఉన్నాయి. నిధులు కనక లభిస్తే ప్రస్తుతం పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలుకూడా ప్రభుత్వం అమలు పరుస్తుందని ఆయన చెప్పారు.

వరంగల్, హైదరాబాద్ సెంట్రల్ జైళ్ళనుమినహాయిస్తేమరేజైలులోనూ ఖైదీలు అత్యధిక సంఖ్యలో లేరని మంత్రి చెప్పారు.

కోర్టు తీర్మానాలన్నిటినీ నిరాకరించిన అనంతరం పద్దులను సభ ఆమోదించింది. వోటింగ్ జరపాలని రెండుసందర్భాలలో ప్రతిపక్షం పట్టుపట్టింది. అయితే ఆ తీర్మానాలు వీగిపోయాయి.

పెరోల్ ఇచ్చే అధికారాలను జైళ్ళ సూపరింటెండెంట్లకుఖైదీలకు పెరోల్ మంజూరుకు సంబంధించిన నిబంధనలను సవరించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని మంత్రి చెప్పారు.

తాము సూచించిన అంశాలకు సమాధానాలు రాలేదని మంత్రి ప్రసంగం పూర్తి కాగానే స్పీకర్‌కు తెలుపుతూ పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తంచారు.

చర్చ సమయంలో వచ్చిన ముఖ్యమైన అంశాలను మాత్రమే మంత్రి తమ ప్రసంగంలో ప్రస్తావించడం జరగవాయితీ అని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు. సభ్యులు సూచించిన ప్రతి అంశంపైన మంత్రి సమాధానం ఇవ్వవసరం లేదని ఆయన అన్నారు.

సభ్యులు చేసిన సూచనలన్నిటినీ పరిశీలించి తమ చర్యలు గైకొనాలని ప్రభుత్వానికి స్పీకర్ సలహా ఇచ్చారు. అదే సమయంలో తొలిసారిగా మంత్రి అయిన శ్రీ అన్సారీపట్ల సానుభూతి చూపవలసినదిగా సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఖైదీలకు సంస్కరణ కేంద్రాలుగా జైళ్ళు ఉండాలనీ, అయితే ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వం విఫలమైనదనీ శ్రీ మహానంద (డి.యఫ్.) అంతకు ముందు చర్చను ముగిస్తూ అన్నారు.

నిబంధన ప్రకారం లభించవలసిన ఆహారం ఖైదీలకు లభించడంలేదు. వారిని అధికారులు పీడిస్తున్నారు. వారిపట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని కూడా ఆయన విమర్శించారు.

ఖైదీల కోసం వినియోగించవలసిన ఆహారపదార్థాలను అధికారులు దుర్వినియోగపరుస్తున్నారని పలువురుసభ్యులు ఆరోపించారు.

మరమగ్గాలు మొదలైన వాటిని ప్రవేశపెట్టడం ద్వారా ఖైదీలకు పని కల్పించాలని శ్రీ పూళ్ళ సుబ్బయ్య (మిక) సూచించారు.

రాజకీయ ఖైదీలపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని శ్రీమతి జె. ఈశ్వరీ బాయి (కి.మ) అన్నారు.

సబ్ జైళ్ళ వ్యవహారాలను జైళ్ళ శాఖకు అప్పగించాలని శ్రీ సి. శివయ్య సూచించారు.

ఖైదీల వర్గీకరణకు స్వస్తి చెప్పాలని శ్రీ భక్తవిశాల్ పిట్టి (ఎస్. ఎస్. పి) సూచించారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి(అ.క)కూడా ప్రసంగించారు.

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ రద్దుకు మంత్రి సమర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 9

రెండు సంవత్సరాల పాటు విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన సవరణ నిన్న అసెంబ్లీ లో నీగిపోయింది

పన్నే నెల ఒకటవ తేదీ వరకే కౌన్సిల్‌ను రద్దు జేసినట్టు పరిగణించాలని సూచిస్తూ శ్రీ వావిలాల ప్రతిపాదించిన సవరణకు 27 వోట్లు రాగా ప్రతికూలంగా 57 వోట్లు వచ్చాయి.

1968వ నవంబరు ఒకటవతేదీవరకూ విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దుచేస్తూ ఉత్తర్వు జారీచేసారు.

సరియైన కారణాలులేకుండా ఆ మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దుచేయడం ద్వారా రాజకీయ చైతన్యంగల ఆంధ్రంలో పొరపాటున లేకుండా చేస్తారని శ్రీ వావిలాల తన సవరణ ప్రవేశపెడుతు విమర్శించారు. రద్దు అయిన మున్సిపల్ కౌన్సిల్‌లోని సభ్యుల పునర్వర్తన, లేక పాలనానిర్వహణ తీరు సక్రమంగా లేదని తేలితే పౌరులకు ప్రజాస్వామిక హక్కులు లేకుండాచేసే బదులు వారిపై చర్యలు గైకొని ఉండవలసిందని ఆయన అన్నారు.

కౌన్సిల్ సభ్యుల బాధ్యతారాహిత్యమైన చర్యవల్ల కమిషనర్‌తో సహా సిబ్బందికి వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడినదని పేర్కొంటూ ప్రభుత్వ చర్యను డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు సమర్థించారు.

ఆస్తిపన్ను విపరీతంగా పెంచడం తదితర క్రమ విరుద్ధ చర్యలు గైకొనడంవల్ల విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దు చేయవలసి వచ్చినదని మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ చెంచురామ నాయుడు చెప్పారు.

ధాన్యం బ్లాక్ మార్కెట్‌లోకి పోకుండా నివారించడానికి భూస్వాములపై 'ఘెరావ్'

కేరళలో తమపార్టీ బలంగా ఉన్నచోట ప్రత్యక్ష చర్య గైకొంటామని సుందరయ్య ప్రకటన

(ట్రివేండ్రమ్, జూలై 9 (పి.టి.ఐ.)

పెద్దపెద్ద భూకామందుల వద్ద ఉన్న ధాన్యం సేకరణకు, రాష్ట్రంలోబియ్యం రవాణాపై ఆంక్షల విషయంలోను మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదనలు మితవాద కమ్యూనిస్టుపార్టీ ఇతర రాజకీయ పార్టీల వ్యతిరేకత కారణంగానే అమలు జరపని పక్షంలో, బెంగాల్ ఐక్యసంఘటనలోని మార్క్సిస్ట్ సభ్యులు తమ బలగాన్నంతటినీ సమీకరించి భూకామందులను ఘెరావ్‌చేసి వారు తమ ధాన్యాన్ని బ్లాక్‌మార్కెట్ చేయకుండా ప్రభుత్వానికే విక్రయించేట్టు చూడగలరని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య అన్నారు.

పార్టీ అధ్యయన శిక్షణాలయమునందు సంధ్యరంగా నిన్న ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ మార్క్సిస్ట్ పార్టీ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నందుకుఐక్య సంఘటన ప్రభుత్వంలోని ఇతర పార్టీల సభ్యులను శ్రీ సుందరయ్య నిశితంగా విమర్శించారు కేరళ రాష్ట్రంలో ఇంకా బియ్యం బ్లాక్ మార్కెట్ జరుగుతున్నందుకు రాష్ట్ర ఆహారమంత్రి శ్రీమతి గౌరి థామస్, ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్‌లదే పూర్తిబాధ్యత అని, ఇతర పార్టీల సభ్యులు ఆరోపించడం పట్ల శ్రీ సుందరయ్య విమర్శించారు.

బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్యలుగైకొనాలని లేని పక్షంలో ప్రజలే ప్రత్యక్ష చర్యగైకొనవలసి వస్తుందని శ్రీ సుందరయ్య హెచ్చరించారు.

[illegible] 28 వేల రూపాయల చెక్కును ఈనెల 4వ తేదీన [illegible] లిమిటెడ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ రాజశేఖరరావు జిల్లా కలెక్టర్ శ్రీ [illegible] కు సమర్పిస్తున్నారు. ఈ విషయంలో [illegible]

అరబ్బులకు ఎవరూ ద్రోహం చేయలేదని మొరాకో రాజు ప్రకటన

రాబాట్, జూలై 9 (రాయిటర్)

వియ్నామీయా యుద్ధంలో అరబ్ రాజ్యాలకు రష్యా కానీ, అమెరికా కానీ మరే దేశం కానీ ద్రోహం చేయలేదని మొరాకో రాజు హసన్ చెప్పారు.

అగ్రరాజ్యాలన్నీ ఇజ్రాయిల్‌ను స్తుతించాయనీ, అరబ్బులతరఫున పోరాడుతామని కూడా ఎవరూ వాగ్దానం చేయలేదని గత రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

పికెట్ ప్రాథమిక పాఠశాల టీచర్లకు జీతాలు లభించని స్థితి

సికింద్రాబాద్ జూలై 9

పికెట్ ప్రాంతంలోగల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గతమూడు నెలలుగా వేతనాలు చెల్లించనందుకు ఉపాధ్యాయ సంఘం నగరశాఖ కార్యదర్శి శ్రీ జి. పుల్లయ్య విచారం వ్యక్తం చేసారు.

ఈ పాఠశాల అజమాయిషీ బాధ్యతను జిల్లా పరిషత్తునుండి విద్యాశాఖ స్వీకరించినందుకు ఈ జాప్యం జరుగుతున్నదని చెబుతున్నారనీ, కారణం ఏదైనా ఉపాధ్యాయులకు నెల నెలా వేతనాలు చెల్లించడం ప్రభుత్వం బాధ్యతలనీ, ఉపాధ్యాయుల ఇబ్బందిని గమనించి జీతాల బట్వాడాకు ప్రభుత్వం వెంటనే ఉత్తర్వు జారీచేయాలని శ్రీ పుల్లయ్య నేడు ఇక్కడ జారీచేసిన పత్రికా ప్రకటనలో చెప్పారు.

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్

బేగంపేట.

టెండర్ నోటీస్

బేగంపేట ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ స్టోర్స్ అసిస్టెంట్ కంట్రోలర్ - ఏవ్‌రో ఏర్‌క్రాఫ్ట్‌కు గ్రౌండ్ షిప్ మెంట్ కట్టడము సరఫరాకు 24-7-67 సాయంత్రము 16-00 గంటలలోపుగా అందునట్లుగా సామర్థ్యగల స్టోర్కీపర్ ఇంజనీర్ల నుండి సీల్డు టెండర్లు కోరుచున్నారు. డ్రాయింగులతోసహా టెండర్ డాక్యుమెంట్లు తిరిగి చెల్లించనట్లయితే కంటెట్టుకు రు. 15-లు చెల్లించి పని వేళలలో బేగంపేట అకౌంట్స్ ఆఫీసర్ నుండి పొందవచ్చును.

అమ్మకం ప్రకటన

నా క్లయింట్లు, హైదరాబాద్, సుల్తాన్ బజార్ జ్యాంకుక్‌పేటలోని శ్రీ నవరత్నస్టార్స్ పేరుతో వ్యాపారం చేస్తున్న కీర్తిశేషులైన వి.ఆర్. హనుమయ్యగారి కుమారులు (1) వి. హెచ్. కృష్ణ, (2) వి. హెచ్. సత్యనారాయణ, (3) వి. హెచ్. సుదర్శన్, (4) వి. హెచ్. సుధాకర్లు దిగువనుపహరించిన ఆస్తినికీర్తిశేషులైన వై. వి. నరసింహులుగారి కుమారులు (1) యెలమల్లి ఎన్ నరసింగరావు, (2) వై. ఎన్. వెంకటేశ్వరరావు, (3) కుమారి శ్రీమతి కమలమ్మదేవి, (4) భార్య శ్రీమతి వెంకటమ్మ-నుండి కొనుటకు అంగీకరించి ధరావతు మైకం కూడా చెల్లించియున్నారు. కావున దిగువనున్న హరించిన స్థిరాస్తికి ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు, హక్కులు, అభ్యంతరాలు వుండేఎడల అట్టివాటిని ప్రకటన తేదీనుండి వారంరోజులలోపు దిగువ సంతకం చేసినవారికి అందచేయాలి. గడువు పూర్తయిన తర్వాత అమ్మకం పత్రాలు వ్రాయించుకొని రిజిష్టర్ చేయించుకోగలరు.

ఆస్తి వివరం :- హైదరాబాదు బొగ్గులకుంటలోగల సెం. 4-1-1057 ఇంటిలో కొంతభాగం, 322 చ.గజాల విస్తీర్ణం గలిగి ప్రతిపాదితమైన 1వ అమ్మకందారు నివసించుచున్నాడు. అట్టిదానికి సరిహద్దులు.

ఉత్తరం:- పైన కొనుగోలుదారుల (శాక్లయింట్లు) స్వాధీనంలోవున్నస్వంత యిల్లు నెం. 4-1-1057 కొంతభాగం.

దక్షిణం:- తుల్జాప్రసాద్ యిల్లు.

తూర్పు:- పబ్లిక్ రోడ్ (సింగ్‌కోతి నుండి బషీర్ బాగ్)

పడమర:- లాలాలేశ్ ఆనరబుల్ మరియు శ్రీమతి పర్టిసి.

661/2, బ్యాంక్ వీధి అలీఅబిడ్స్ హైదరాబాద్-1 ఆ.ప్ర. (అడ్వొకేట్) ఫోన్: 46453

అభివృద్ధి పథకాలకై నిధులు లేవనే వాదన అర్థరహితం

మితవాద కమ్యూనిస్టుపార్టీ విమర్శ

హైదరాబాద్, జూలై 9

ఉద్యోగుల తొలగింపునకు, ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమం మందగింపునకు పూనుకొంటూ, రాష్ట్రానికి ఆర్థిక వనరుల కొరత ఏర్పడినందువల్ల ఈ చర్యలు గైకొన్నట్లు ప్రభుత్వం చేస్తున్న వాదన అర్థరహితమని మితవాద కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ నేడు విమర్శించినది.

ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయక రంగాలలో రాష్ట్రం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని పరిష్కరించడానికి మితవాద కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కొన్ని చర్యలు సూచించినది.

రూపాయి విలువ తగ్గింపు, అపిమ్మట ప్రభుత్వం అవలంబించిన అభివృద్ధి నిరోధక విధానాల ఫలితంగా రాష్ట్రపరిస్థితి ఆందోళనకర స్థాయికి దిగజారినదని రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రుణాలు తిరిగి చెల్లింపు ఈ రుణాలపై వడ్డీ చెల్లింపు విషయంలో మారటోరియం ప్రకటించాలనీ, జమీందార్లకు నష్ట పరిహారం చెల్లింపు విషయంలో కూడా మారటోరియమ్ ప్రకటించాలనీ, మద్య నిషేధాన్ని రద్దుచేయాలనీ, చిన్న భూకమతాలను మినహాయించి ఇతర వ్యవసాయదారులందరి ఆదాయంపై పన్ను విధించాలనీ, రుణాలబకాయిలు అడ్వాన్సులు, పన్నుల బకాయిలను వసూలు చేయాలని శాసనమండలిని రద్దుచేయాలని ఇతర దుబారాఖర్చులను తగ్గించుకొనవలెననీ, రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం సూచించినది.

ప్రభుత్వం ఈ చర్యలను గైకొనేట్టు ప్రజా ఉద్యమాల సమీకరణ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడిచేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలనీ, నాల్గవ ప్రణాళికలో కోతను పునరుద్ధరించాలని ఈ తీర్మానంలో చెప్పారు.

చిన్న, పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులన్నిటి నిర్మాణం వీలయినంత త్వరలో పూర్తి చేయాలనీ, విద్యుచ్ఛక్తి ఉత్పాదనశక్తిని పెంచాలనీ, ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలనీ ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేసారు.

మచిలీపట్నంలో బందరు కాలువబ్రిడ్జి కూలిన సంఘటన

మచిలీపట్నం జూలై 9 (పి. టి. ఐ.)

మచిలీపట్నంలోని చింతగుంటపాలెం కలేఖాన్‌పేట ప్రాంతాలను కలుపుతూ 70 ఏళ్ళనాడు ఊరికి పడమరదిక్కున బందరుకాలువపై నిర్మించిన వంతెన గత శుక్రవారం రాత్రికూలిపోయింది. చల్లపల్లినుండి సరుకులనుకొని వస్తున్న ఒకలారీవంతెనను దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. లారీడైవరు తదితరులు ప్రమాదం నుండి తప్పించుకొన్నారు. ఈ వంతెన మీదుగానడిచే వాహనాలు ఆర్. టి. సి. బస్సులను నిడుమోలు, కూచిపూడి, ఘంటసాల రూట్ మీదుగా మళ్ళించారు. వంతెనకు 40ఏళ్ళనాడు ఒకేఒకసారి మరమ్మతులు జరిగినట్లు తెలుస్తున్నది. కృష్ణాజిల్లా కలెక్టర్ జయకర్ పి. జాన్సన్ తదితర అధికారులు నేడు ఉదయం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు.

నాసర్‌తో దినేశ్ చర్చలు

కైరో, జూలై 9 (పి.టి.ఐ)

వియ్నామీయాలో సంభవించిన పరిణామాలవల్ల భారతప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ తెలిపారు.

ఇటీవలి పరిణామాలవల్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆందోళన చెందుతున్న విషయాన్ని నాసర్‌కు ఆయన తెలిపారు.

నాసర్‌తో ఆయన సుమారు గంటసేపు సంభాషణలు జరిపారు.

ఉత్కృష్ట పరిస్థితిలో ఇండియా తమకు తోడ్పడుతున్నందుకు నాసర్ కృతజ్ఞతలు తెలిపారు.

నాసర్-దినేశ్‌సింగ్ చర్చల ఫలితంగా భారత వాణిజ్య ప్రతినిధివర్గం వచ్చే వారం కైరో సందర్శిస్తుంది. ఈజిప్టుకుఅవసరమైనసరకును సులభమైన చెల్లింపు పద్ధతిలో సరఫరాచేసే అవకాశాలను ఆ ప్రతినిధివర్గం పరిశీలిస్తుంది. వాణిజ్య ప్రతినిధులు, అధికారులు ఆ ప్రతినిధివర్గంలో ఉంటారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో నీటి ఎద్దడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 9

నేడు నల్లాలలోనికి నీరు సమృద్ధిగా రాకపోవడంవల్ల నగరంలోని వివిధ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. ఆయా ప్రాంతాలలోని ఇళ్ళలోని స్త్రీలు నీటికోసం ఇంటింటికి తిరిగారు. హోటళ్ళకు వెళ్ళిన వారికి సగం గ్లాసు మంచినీరు సరఫరాచేసారు. చిక్కడపల్లి నల్లకుంట విద్యానగర్ విజ్ఞానపురి ప్రాంతాలలోని వారు నీటి కోసం చాలా ఇబ్బందిపడ్డారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు నీరు సమృద్ధిగా సరఫరాచేయకపోతే నిరాహారదీక్ష కొనసాగిస్తానని మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ యాదగిరి ఇటీవల కార్పొరేషన్ అధికారులకు హెచ్చరికచేసారు.

తిరిగి ప్రత్యక్ష చర్యకు అస్సామ్ కొండజాతి నాయకుల యోచన

అశోక్ మెహతా కమిటీ బహిష్కరణకు తమ నిర్ణయం తిరుగులేనిదని వివరణ

న్యూఢిల్లీ, జూలై 9 (పి.టి.ఐ)

అస్సామ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ పథకం రచనకు కేంద్ర మంత్రి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతను ఏర్పాటైన కమిటీలో పాల్గొనరాదన్న తమ నిర్ణయం "తిరుగులేనిదని" అస్సామ్‌కు చెందిన అఖిలపక్ష కొండజాతినాయకులు నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఈ విధంగా జాలయాపనవల్ల ప్రయోజనం ఉండదని వారు అన్నారు.

ఢిల్లీ చర్యలకు హాజరైన అఖిలపక్ష కొండజాతి నాయకుల మహాసభ ప్రతినిధివర్గం నాయకుడు రెవ్వెన్ విలియంసన్ సంగ్మా, సభ్యులు నికొలాస్ రామ్, జాక్టర్ స్వెల్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో తమ వాదాన్ని వివరించారు.

ఈ నెల 14వ తేదీన షిల్లాంగ్‌లో జరుగబోయే అఖిలపక్ష కొండజాతి నాయకుల మహాసభ సర్వసభ్య సమావేశంలో పరిస్థితిని కూలంకషంగా పరిశీలించి, తమ ప్రజల అభీష్ట సాధన కోసంఅహింసాయుత పద్ధతిలో ప్రత్యక్ష చర్యలను తిరిగి ప్రారంభించే విషయాన్ని యోచించగలరని వారు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం లోగడ చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని వారు విమర్శించారు.

ఇది ఇలా ఉండగా, అస్సామ్ పునర్వ్యవస్థీకరణ సమస్యపై చర్చలలో ప్రభుత్వంభగ ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఒక నిర్ణయానికి రాగలదని భావిస్తున్నారు.

అశోక్ మెహతా కమిటీ నివేదిక సమర్పించడానికి ఆగస్టు 31వ తేదీ వరకు గడువు పెట్టినందువల్ల ఆ తేదీ తర్వాత నిర్ణయం గైకొన వచ్చునని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

నేపాల్ ప్రాంతంలో కమ్యూనిస్టుల అరాచక చర్యలు

ఖాట్మండు, జూలై 9 (యు.ఎస్.ఐ)

ఇండియాలోని కమ్యూనిస్టులు నేపాల్‌లోని టీరాయ్ ప్రాంతంలో "టీరాయ్ విముక్తి సమితి" అనే స్థానిక ఉద్యమ సంస్థతోకలిసి లూటీలు, గృహదహనాలు సాగిస్తున్నారని, కొద్దిమంది నేపాల్ కమ్యూనిస్టులు వారికి సహాయం చేస్తున్నారని ఇక్కడ తెలియ వచ్చింది.

విముక్తి సమితి నాయకులైన రఘునాథరాయ్, రాంజీ మిశ్రా కొన్ని సంవత్సరాలక్రితంపోలీసులతోపోరాటంలో మరణించినప్పటినుండి సమితి కార్యకలాపాలు ఆగిపోయి ఇటీవల పునః ప్రారంభమైనవి.

నేపాల్ కమ్యూనిస్టులు వారాణాసి నుండి ఇండియాలో నేపాల్‌కు సరిహద్దులలోఉన్న ఇతర పట్టణాల నుండి వస్తూ సమితి కార్యక్రమాలలో పాల్గొంటున్నారట.

రఘునాథ్‌రాయ్, రాంజీ మిశ్రా కాక, ఇంకా కొంతమంది అతివాద కమ్యూనిస్టుపార్టీలో సభ్యులుగా ఉండేవారు. ఈపార్టీని నేపాల్‌లోని నేపథ్యంచిన తర్వాత అందులో కొందరు నేపాలీ పోరుడైన పుష్పలాల్ నాయకత్వాన నేపాల్ నాయకత్వంపై వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు.

ఇండియాలోని అధికారికకమ్యూనిస్టు పార్టీ సహకారంతో ఈ వర్గం ఇటీవల టీరాయ్‌లో ప్రచార కార్యకలాపాలు సాగిస్తున్నారు.

తేయాకుతోటపై దాడిచేసిన సాయుధుల తరిమివేత

సిలిగుడి, జూలై 9 (పి.టి.ఐ)

ఖోరీబరీ పోలీస్‌స్టేషన్‌కు మూడు మైళ్ళలో గల తేయాకుతోటపై దాడిచేసిన 500 మంది సాయుధులను, సాయుధపోలీసులను తరిమికొట్టినదని, పోలీస్ ప్రధానకేంద్రానికి సమాచారం అందినది.

సాయుధులు పారిపోయారు.

ప్రాంతీయ భాషల రచయితలకు సర్వ విధాల సహాయం

కేంద్ర విద్యామంత్రి త్రిగుణసేన్ ప్రకటన

అలహాబాద్ జూలై 9 (యు.ఎస్.ఐ)

వివిధ విషయాలపై ప్రాంతీయ భాషలలో పుస్తకాలు వ్రాసే రచయితలకు ప్రభుత్వం సాధ్యమైన సహాయం మంతా చేస్తుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్ చెప్పారు.

దేశంలో ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన జరగాలన్న అభిప్రాయాన్ని కూడా ఆయన బలపరచారు.

విశ్వవిద్యాలయాలకు జిల్లాకు గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం చేయాలన్న విద్యాసంఘం సూచనను తిరిగి అమలు జరపడం గురించి కేంద్రం ఆలోచిస్తున్నదని కూడా డాక్టర్ సేన్ వెల్లడించారు.

అధికారాన్ని అంటిపెట్టుకొని ఉండడానికే ప్రాకులాడే వారనిగాక, ప్రతిభగలవారిని మాత్రమే వైస్ ఛాన్సిలర్లుగా నియమించాలని ఆయనఅన్నారు.

అలహాబాద్ విశ్వ విద్యాలయధ్యాపక సంఘం సమర్పించిన విజ్ఞాపనపత్రానికి సమాధానమిస్తూ డాక్టర్ త్రిగుణసేన్ పై విషయాలు చెప్పారు.

కేంద్రవ్యవసాయశాఖ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జూలై 9 (యు. ఎన్. ఐ)

వివిధ వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుజరపడానికి వీలుగా కేంద్ర వ్యవసాయ శాఖను పునర్వ్యవస్థీకరిస్తున్నారు.

ఈ శాఖ 1966-67వ వార్షిక నివేదికలో ఈ విషయం పేర్కొన్నారు. ఈ నివేదిక నేడు విడుదల అయినది.

ఈ శాఖలోని నిబ్బందిని, వివిధవిభాగాలను కార్యసాధనకై సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకోవడం ఈ పునర్వ్యవస్థీకరణ లక్ష్యం. ఇందుకోసం ఈక్రింది చర్యలు గైకొనాలని తలపెట్టారు.

సాంకేతికశాఖాధికారులకు ప్రస్తుతంగల పథకాలు సూచించే బాధ్యతలతోపాటు ప్రణాళికా రచన, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణల బాధ్యతలు కూడా అప్పగించడం.

ప్రతి అధికారికి, ప్రతి విభాగానికి ఒక సమగ్రమైన, విస్పష్టమైన కార్యక్రమం అప్పగించడానికి వీలుగా, పనులసుబాధ్యతలను తిరిగి పేటాయించడం.

సాంకేతిక విషయాల నిర్వహణను ఒక అధికారి ఇతరుల ప్రమేయంలేకుండా చూసుకునే అవకాశం కల్పించడం.

వ్యవసాయ ప్రణాళికా పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతర సన్నిహిత సంబంధం ఉండడానికి వీలుకల్పించే కార్యనిర్వహణా పద్ధతిని ప్రవేశపెట్టడం, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం.

ఆహార, వ్యవసాయ, సమాజాభివృద్ధి సహకార, పశుపోషణ, రసాయనాలు పారిశ్రామికాభివృద్ధి, ఆర్థిక శాఖలు, ప్రణాళికాసంఘం మధ్య సన్నిహిత సంబంధాలు నిలబెట్టుకొంటూ వ్యవసాయోత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యత లభించేటట్టు చూడడం.

ఖారీ, రబీఋతుగతి నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద ఆయకట్టులో నీటి వినియోగం గురించి ప్రత్యేక శ్రద్ధ వహించడానికై వ్యవసాయశాఖలో నీటి వినియోగం విభాగాన్ని నెలకొల్పారు.

1967-68 సంవత్సరానికి ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమం పేరుతో ఒక సమగ్ర కార్యాచరణ పథకం రూపొందించినట్టు దీనికి 1.25కోట్లు బడ్జెట్‌లో కేటాయించినట్టు ఈ నివేదిక తెలియజేసింది.

ఈ కార్యక్రమం క్రింద అనేక పథకాలు రూపొందిస్తున్నారు. నీటిపారుదల ప్రాజెక్టులుగల ప్రాంతాలలోమార్కెట్ ప్రాంతాలకు సంబంధాలు కల్పించడానికై గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు సౌకర్యాలను అభివృద్ధి పరచడంతో పాటు అధునాతన వ్యవసాయ విధానాలు, భూసంరక్షణ, కాలువలు, వ్యవసాయోత్పత్తుల సరఫరా, పంటలువేసే పద్ధతులను ప్రవేశ పెట్టడం గురించి సమగ్రకృషి జరపడం ఈ పథకాల లక్ష్యం.

నాల్గవ ప్రణాళికలో ఈ కార్యక్రమాలను 30 లక్షల ఎకరాలకు విస్తరింపజేయాలని తలపోస్తున్నారు. ఈ సంవత్సరానికి గాను వివిధ రాష్ట్రాలు కేంద్రంతో సంప్రదిస్తూ తమ కార్యక్రమాలను రూపొందించుకొంటున్నాయి.

చెరకు టన్నుకు 85 రూపాయల ధర నిర్ణయించాలని విజ్ఞప్తి

కేంద్ర ఆహార మంత్రికి మెమొరాండం సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 9 (యు.ఎన్.ఐ)

1967-68 సంవత్సరానికి చెరకుధర టన్నుకు 85 రూపాయలు చొప్పున నిర్ణయించవలసినదని కోరుతూ రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల కాంగ్రెస్ ప్రతినిధి వర్గం నేడు కేంద్ర ఆహారమంత్రి శ్రీజగజీవన్‌రామ్‌కు ఒక మెమొరాండాన్ని అందచేసారు. చెరకుధరను ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ధరలతో పోల్చిచూస్తే దీని ధర బహుస్వల్పంగా ఉన్నట్టు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ జేపీ రెడ్డి, బాలిరెడ్డి కేంద్ర ఆహారమంత్రికి తెలియచేసారు. చెరకుపండే వ్యవసాయదార్లకు లాభసాటిగా లేదనీ, దీనివల్ల చెరకు పండే ప్రాంతాలలోని రైతులు దీనిని పండించడానికి విముఖులవుతున్నారనీ, ఆయన కేంద్రమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌కు చెప్పారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ప్రమాణాలుకూడా చెరకు ధరను టన్నుకు 85 రూపాయల మేరకు పెంచవలసిందని కోరుతున్నట్టు శ్రీ బాలిరెడ్డి తెలిపారు. చెరకుల ఉత్పత్తిదార్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను మెమొరాండంలో తెలిపారు. దాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి వీలు కల్పించాలని మెమొరాండంలో కోరారు.

కేంద్ర మంత్రి శ్రీజగజీవన్‌రామ్‌ను రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల కుకాంగ్రెస్ ప్రతినిధివర్గ సభ్యులు మెమొరాండం సమర్పించిన సమయంలో రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి కూడా అక్కడే ఉన్నారు.

రాష్ట్ర రిజిస్ట్రేషన్ కాంగ్రెస్ సమావేశం

హైదరాబాద్, జూలై 9

ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ కాంగ్రెస్ సమావేశం జూలై 14వ తేదీ సాయంత్రం 4-45 గంటలకు జూబిలీహిల్స్‌లో జరుగుతుందని కన్వీనర్ తెలియజేస్తున్నారు.

జపాన్‌లో తుపాన్ భీభత్సం: 144 మంది మృతి

టోక్యో, జూలై 9 (రాయిటర్)

జపాన్‌లో నేడు తుపాను ఫలితంగా 144 మంది మరణించారు. 100 మంది గాయపడ్డారు. మరి 138 మంది జాడ తెలియడంలేదు. విపరీతంగా ఆస్తినష్టం కలిగింది.

తుపానుగాలుల ఫలితంగా వరదలు విజృంభించడంతో మరి191మంది గాయపడ్డారని అనధికార వర్గాలవారు పేర్కొన్నారు. అపరిమితంగా ఆస్తులకు నష్టం కలిగింది.

929 భవనాలు ధ్వంసమైనాయి. వరదనీరు 40 వేల ఇళ్లు జలమయమైనాయి. 356 రోడ్లు, రోడ్లకు సంబంధించిన వంతెనలు మొత్తాలకు 131 దెబ్బతినడమైనవి.

పశ్చిమ దేశాలవారి వస్తుల ధ్వంసానికి [illegible] బెదరింపు

కేరళ కార్మిక మంత్రి పక్షపాతవైఖరి ప్రదర్శిస్తున్నట్టు ఆరోపణ

త్రివేంద్రం, జూలై 9 (యు.యస్.ఐ)

కేరళ ప్రభుత్వంలో కార్మికమంత్రి శ్రీ మత్తయ్ మంజూరన్, ఆయన మంత్రిత్వశాఖ అతివాద కమ్యూనిస్టుల అడుగులకు మడుగులొత్తే ధోరణిలో వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్ర ఐ. యన్. టి. యు. సి. అధ్యక్షుడు అయిన శ్రీ సి. యు. చాకో ఆరోపించారు.

శ్రీ చాకో నేడు విలేకరులతో మాట్లాడుతూ, అతివాద కమ్యూనిస్టుల ఆధ్వర్యంక్రింద ఉన్న కార్మికసంఘాలు తప్ప ఇతర కార్మికసంఘాలపట్ల మంత్రి ద్వేషభావం చూపుతున్నారని అన్నారు.

కార్మికమంత్రి పక్షపాత ధోరణిపై [illegible]

నేడే చూడండి! నేడే చూడండి!

ఆబాలగోపాలాన్ని ఆకర్షిస్తున్న అద్భుత పౌరాణిక చిత్రం

"శ్రీకృష్ణ విజయం"

ప్రముఖ నటీనటులు

సాంకేతిక నిపుణులు సృష్టించిన కళాఖండం

ప్రభాత్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు [illegible] 3.30

ప్రకటన

హైదరాబాద్, సికింద్రాబాద్ ఇంటినగరాలకు మా నీళా కన్జ్యూమర్లకి డిస్ట్రిబ్యూటర్లుగా సికిందరాబాద్ రాణిగంజ్ లోని, వజీర్ సుల్తాన్ ఎజన్సీస్‌ను నియమించామని తెల్పుటకు సంతసించుచున్నాము.

నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

కన్జ్యూమర్ శాఖ

(IAM)

వివాహములు, అన్ని శుభకార్యములకు అందమైన "బారెలు" మరియు పసందైన సూటింగులకు

ఫ్యాషన్ వ్ పాట్సు లేన్, ఫోన్: 72258, సికిందరాబాద్

స్త్రీ పురుషులకు నమ్మకమైన టైలరింగ్

వివాహములకై ప్రత్యేకమైన సరుకు

బనారస్, కంచి, బెంగుళూరు మదురై, వెంకటగిరి, గద్వాల

బారెలు

ఆర్.ఆర్.గోపాల్

బట్టల వ్యాపారస్తులు

పత్తర్‌గట్టి, హైదరాబాద్. (ఆ.ప్ర)

ESTD: 1914 Phone: 41856

అపూర్వమైన ఫలితాలు సాధించాలంటే వెంటనే చేరండి

ఆంధ్రా, ఉస్మానియా, అలీఘడ్ మెట్రిక్స్, హెచ్. ఎస్. సి. మరియు పి. యు. సి. (ఉస్మానియా సైన్స్) (సప్లిమెంటరీ)

బాలికలకు ప్రత్యేక తరగతులు ఆధునిక పరికరాలతో అమర్చిన లేబరేటరీ గలదు ప్రాస్పెక్టసును ఒక్క రు. 1-00 చెల్లించాలి.

ఇప్పుడే తరగతులు ప్రారంభమైనవి.

ఎవరెస్ట్ ట్యుటోరియల్ కాలేజీ

హిదాయత్ ఫిష్ పత్తర్‌గట్టి, జూబ్లీ పోస్టాఫీసు ఎదుట నుండి మీరాలంగోడ్-హైదరాబాద్.

ఫోన్: 46453

ఆఖిల్ రోడ్, జమరుద్ మహల్ సమీపమున

నిక్కాజీ కాంపౌండ్, 3 ఏసెస్, ఫోన్: 38036

(IZAR)

తలనొప్పిగా ఉందా?

2 అనాసిన్ చప్పున తగ్గిస్తుంది

తలనొప్పిగ ఉన్నప్పుడు నరాలు బిగువుగా, ఉదాసీనంగా, అలసటగా ఉంటుంది. చిరచిరలాడుతూ, చీటికిమాటికి కోప్పడుతూ, ఉంటారు. 2 అనాసిన్ వెంటనే తీసుకోండి. అవి నాలుగు విధాలుగా ఎంత వేగంగా పనిచేస్తాయో చూడండి:

1. అనాసిన్ తలనొప్పిని తగ్గిస్తుంది — చప్పున
2. అనాసిన్ అలసటను తీసివేస్తుంది — చప్పున
3. అనాసిన్ ఉదాసీనతను పారదోలుతుంది — చప్పున
4. అనాసిన్ నరాల బిగువును సడలిస్తుంది — చప్పున

ఇందుకు కారణం, డాక్టరిచ్చిన ప్రిస్క్రిప్షనువలె అనాసిన్‌లో ఔషధాలు కలిసి ఉన్నాయి. భారతదేశంలో ఇతర బాధోపశమనకారులకన్నా అనాసిన్‌నే ప్రజలు ఎక్కువ వాడుతున్నారంటే అందులో ఆశ్చర్యపడవలసినది యేమిలేదు.

ఈసారి తలనొప్పిగ ఉంటే, అనాసిన్ తీసుకోండి. అనాసిన్ జలుబుకు, దగ్గు, వంటినొప్పి, ఒళ్ళనొప్పులమంది నివారణనిస్తుంది.

అనాసిన్ ఎప్పుడు దగ్గర ఉంచుకోండి.

అనాసిన్ కావాలని పట్టుపట్టండి.

అనాసిన్

చాలా మంచిది

ఎందుకంటే, అది 4 విధాలుగ పనిచేస్తుంది

MANNERS & COMPANY LIMITED

19వ సంయుక్త వారం

రహత్‌మహల్
ముషీరాబాద్, హైద్రాబాద్
శీష్‌మహల్
అమీర్‌పేట్, హైద్రాబాద్
నేడు 2 ఆటలు: 6-00, 9-30
రమేష్-నిజామాబాద్
ఎస్.ఎస్.ఎ.పి. రిలీజ్

నేటి రాత్రి
శ్రావ్యమైన సంగీతంతో నిండిన
సాంఘిక చిత్రం
సనమ్‌కదాన్
బహు బేగమ్
(ఇస్ట్మన్ కలర్)
అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, నాజ్, పాలెన్, జానీవాకర్
దర్శకత్వం సంగీతం పాటలు
ఎస్. సాదిక్ రోషన్ సాహిర్
జమరుద్ [ఎయిర్‌కండిషన్డ్]
హైద్రాబాద్
నోబుల్
(పూర్తిగా మార్పు చేయబడింది)
హైద్రాబాద్
చిత్రాణి-(ఎక్‌మాన్డ్)
సికింద్రాబాద్
నేడు 8 ఆటలు: 3-00, 6-15, 9-30
పిక్చర్‌ప్యాలెస్- నిజామాబాద్
-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

పారిశ్రామికవేత్త జలాన్ మృతి

బొంబాయి, జూలై 9 (పి. టి. ఐ)

ప్రసిద్ధ పారిశ్రామిక వేత్త శ్రీ ఎస్. జలాన్ నేటిఉదయం ఇక్కడ గుండె జబ్బుతో మరణించారు. ఆయన వయస్సు 47 సంవత్సరాలు. ఆయన బొంబాయి, కలకత్తాలో అనేక పరిశ్రమలు స్థాపించారు.

నేటి రాత్రి
అంజలి పిక్చర్స్
సువర్ణ సుందరి
(కొత్త ప్రింటు)
నాగేశ్వరరావు, అంజలీదేవి, శేలంగి
అంజలి-సికింద్రాబాద్
రోజూ 8 ఆటలు: 2-00, 6-00, 9-30
(TRUPIX)

జాన్ నుమాల్-మల్లేపల్లి,
హైద్రాబాద్
నేటి నుండి రోజు 2-30కు మ్యాట్నీ
జులై 10, 11, 12, 13 తేదీలు
రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్
గుడిగంటలు
ఎన్.టి.రామారావు, కృష్ణకుమారి
తదుపరి
"శాంతి నివాసం"

అంజలి
జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74315
రోజూ ఉదయం 10-30 ఆట
కాలాంతకుడు
రేట్లు: 0.50, 1.00, 1.40, 1.80



పశ్చిమజర్మనీకి చెందిన ఇ. మెర్క్ కంపెనీ డైరెక్టర్ జి.కె.ఎ. జాన్, కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌కు భారత దేశంలో వినియోగానికి వరిలక్షల సెలియన్ (విటమిన్ ఏ) మాత్రలు బహూకరిస్తున్న దృశ్యం. ఈ చిత్రంలో వీరు ఇరువురితోపాటు పశ్చిమజర్మనీ రాయబారి బ్యారన్ వాన్‌మీర్‌బాఖ్ ప్రొఫెసర్ బుసారినికూడా ఈఫోటోలో చూడవచ్చు.

దేశంలో ఉత్పత్తికి అవకాశంగల వస్తువుల దిగుమతిపై నిషేధం

ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థల సమావేశం సూచన

న్యూఢిల్లీ, జూలై 9 (పి.టి.ఐ)

ప్రభుత్వరంగ పరిశ్రమలలో ఉత్పత్తి విక్రయాలకు సంబంధించిన సమస్యలను ఇక్కడ జరిగిన ఒకసమావేశంలో చర్చించారు. ఈ సమావేశం నిన్న ముగిసింది. ఇది రెండురోజులు జరిగింది.

పరిశ్రమల అభివృద్ధి, కంపెనీ వ్యవహారాలు, శాఖలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘ సభ్యుడు ప్రొఫెసర్ ఎమ్.ఎస్. థాకర్ ఈ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని 16 పరిశ్రమల అధిపతులు ఈ సమావేశానికి హాజరైనారు.

దిగుమతులపై నిర్బంధాలు

పరిశ్రమలో నెలకొడిన స్థితిని గురించి, నాల్గవ పంచవర్ష ప్రణాళికకు సుదిరూపం లభించేనాటికి దాని లోతాగల మార్పులను గురించి ఈసమావేశం పరిశీలించింది. కొన్ని సంస్థలు ముఖ్యంగా ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ రంగాలకు సంబంధించిన సంస్థలలో వాటికిగల శక్తిసామర్థ్యాలకంటే తక్కువగా మాత్రమే పని జరుగుతున్నది. మరికొన్నిటిలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు మార్కెట్ లేకపోవడంవల్లనిలువలు పేరుకొని పోతున్నాయి. అందువల్ల మనదేశంలో ఉత్పత్తి కావడానికి అవకాశంగల పనస్తువును దిగుమతిచేసుకోవడానికి అనుమతించరాదని ఈసమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

కొన్నిసంస్థలు ఇప్పుడు తయారుచేస్తున్నవాటితోపాటు మరికొన్నిఇతర వస్తువులనుకూడా తయారుచేయడానికి ప్రయత్నిస్తున్నాయి. హైడ్రాలిక్ ప్రెస్సులు, ప్రింటింగ్ ప్రెస్సులు, ఇతర రకాల యంత్రాలు తయారు చేయడానికి హెచ్.ఎమ్.టి. చేస్తున్న ప్రయత్నం దీనికి ఒక ఉదాహరణ. మనదేశంలో మార్కెట్ తగ్గడం ఎగుమతుల అవకాశాలు సన్నగిల్లడం దీనికికారణం.

పరిశ్రమలకు సంబంధించిన అనేక ఇతర అంశాలనుకూడా ఈ సమావేశం వివరంగా చర్చించింది.

వరంగల్ జిల్లా పరిషత్ సమావేశం నిరవధికంగా వాయిదా

వరంగల్, జూలై 9

మొన్న మధ్యాహ్నంఇక్కడప్రారంభం కావలసిన వరంగల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వును పురస్కరించుకొని, చివరి క్షణంలో నిరవధికంగా వాయిదా వేశారు.

శ్రీమతి కనకరత్నమ్మ శాసనమండలి సభ్యురాలుగా ఎన్నికైనందున ఏర్పడిన ఖాళీ స్థానానికి ఈ సమావేశంలో జరగవలసి ఉండెననీ, ఇట్టిఅరుణంలో ఈ సమావేశాన్ని వాయిదా వేయడం అక్రమమని తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల నాయకుడు శ్రీ సురేంద్ర రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

కరీంనగర్ మునిసిపాలిటీ ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 9 ఏయన్‌ఐ

కరీంనగర్ మునిసిపాలిటీ ఎన్నికలు వెంటనే జరపాలని రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు [illegible] ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

మునిసిపాలిటీలో [illegible] ప్రజాస్వామ్య పద్ధతిలో [illegible] కరీంనగర్ [illegible] తమ మునిసిపాలిటీ పరిపాలన [illegible] ప్రతి [illegible] అవసరమని [illegible] తమిళ నాగిరెడ్డి, [illegible] మూర్తి, వావిలాల [illegible] అన్నదాత మాధవ [illegible] రాజేశ్వరరావు [illegible] సంయుక్త ప్రకటనలో [illegible]

[illegible] లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రభుత్వం గత నెల 15వ తేదీన కరీంనగర్ మునిసిపాలిటీనిరద్దు చేసింది.

బయాఫ్రాలో పంట పట్టణం నైజీరియా సేనల వశం

లాగోస్, జూలై 9 (రాయిటర్)

బయాఫ్రా రాష్ట్ర సరిహద్దులలో మూడవ పట్టణాన్నికూడా తమ సేనలు వశపరుచు కొన్నట్లు నైజీరియా ప్రభుత్వం గతరాత్రి ప్రకటించింది.

నైజీరియాలోని బయాఫ్రారాష్ట్ర నాయకులు పేర్కొంటు ధోరణితో తమ రాష్ట్రాన్ని సర్వస్వతంత్ర దేశంగా ప్రకటించు కొన్నారు. అంచ్యాద్వారా నైజీరియాను విడిపోవడంలో కేంద్రప్రభుత్వం బలాన్ని ప్రయోగించి కొనడానికి సేనలను పంపింది.

ఆరాష్ట్రంలోని ఇమో జిల్లాలోపలికి తమ సేనలు వెళ్ళాయనీ, రాష్ట్ర రాజధాని ఐన ఎనుగు పట్టణానికిఅతిముఖ్యంగాపురోగమిస్తున్నాయనీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

వేర్పాటువర్గ నాయకులైన కాఫీ కౌంట్ కర్నల్ ఒడుమెగ్వుజలను నిర్బంధించవలసినదిగా కేంద్ర ప్రభుత్వం సేనలను ఆదేశించింది.

తమ రాష్ట్రంలోకి చొచ్చుకురావడానికి యత్నించిన నైజీరియా కేంద్ర ప్రభుత్వ సైనికులలో 300 మందికి పైగా మరణించినట్లు ఒ యో ప్రాంత రేడియో ప్రకటించినదని లోగోస్ నుండి ఎ.ఎఫ్.పి. విలేకరి పేర్కొన్నారు.

ఇతర ప్రాంతాలలో కూడా నైజీరియా సైనికులు అధిక సంఖ్యలో కలుగజేసినట్లు ఆరేడియో పేర్కొన్నది.

టూర్సు ఫిగా తాటస్థ్యం

నైరోబి: నైజీరియా సమస్యను ఈ దేశ ప్రజలే పరిష్కరించు కోవాలనీ, దాని లోతోట్టు చేసుకోరాదనీనాలుగో యూఎస్ ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సభ కిన్షాసా ఉద్ఘాటించింది.

కెనా అధ్యక్షుడు కెనాట్టా, టాన్‌జానియా అధ్యక్షుడు నైరేరే, యూగాండా అధ్యక్షుడు కాండా పాల్గొన్న ఆ సమావేశం మొన్న నైరోబిలో జరిగింది.

బోగాటాలో స్వస్తి చెప్పకుండానే చర్చలు ప్రారంభించాలని నైజీరియా లోని ఇరువర్గాల నాయకులకూ విజ్ఞప్తి చేస్తూ ఆసంస్థ ఒక ప్రకటన చేసింది.

లాగోస్‌లో నైజీరియా సైనికులలో తెగుబాటు జరిపే యత్నాన్ని ఆసక్తి కలిగించింది.

కాంగో ప్రాదేశిక సమగ్రతకు పరిరక్షణ కృషిలో మొబుటును ఆసక్తి బలపరిచింది.

ట్రేడ్ యూనియన్ నాయకులకు లోహియా సలహా

న్యూఢిల్లీ, జూలై 9 (యు.ఎన్.ఐ)

అధిక లాభార్జన, కుటుంబారాధ్యం, ఆదాయం, విలాసాలు సంపాదించుకోవాలనిఉన్నతస్థానాలలోఉన్నవారిపై పెత్తిడి తీసుకు రావడానికి బదులు ట్రేడ్ యూనియన్ నాయకులు, బోనస్ కరువు భత్యం వేతనాల పెంచివంటి సమస్యలను గూర్చే యోచిస్తున్నారని సంయుక్త సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అన్నారు.

వేతనాల పెరుగుదలకన్నా ధరల పెరుగుదల అధికంగా ఉన్నదనిఆయన అంగీకరించారు. వేతనాల పెరుగుదలను గాడిదల పడకతోను, ధరల పెరుగుదలను గుర్రంపరుగుతోనుఆయనపోల్చారు. ధరల పెరుగుదల సమస్య పరిష్కారానికి ఉన్నత స్థానాలలోని వారిపై వత్తిడి తీసుకురావడం ఒక్కటే మార్గమని డాక్టర్ లోహియా అన్నారు.

ఎగిరేపళ్లేల వార్తలను ప్రభుత్వాలుదాస్తున్నవని శాస్త్రజ్ఞుని ఆరోపణ

సిడ్నీ, జూలై 9 (రాయిటర్)

ఎగిరే పళ్లెములనేవి ఇతర గ్రహాల నుండి భూమిమీదికి వస్తున్న రోదసీ నౌకలనీ, వాటిని గురించి సమాచారాన్ని వివిధ దేశాల ప్రభుత్వాలు దాచిపెడుతున్నవనీఅమెరికన్ శాస్త్రజ్ఞుడు జేమ్స్ మాక్డొనాల్డ్ ఆరోపించారు.

ప్రొఫెసర్ మాక్డొనాల్డ్ మిన్నెసొటా యూనివర్సిటీలో వాతావరణ శాస్త్రాచార్యుడు.

'ఎగిరే పళ్లెములు' ఎందుకుఇతర గ్రహాలనుండి వస్తున్నాయో, వాటి సాముఖ్యమేమిటో నాకు తెలియదని ఆయన అన్నారు.

ఎగిరే పళ్లెముల సమాచారాన్ని దాచిపెట్టడంలో అమెరికన్ సి.ఐ.ఎ పాత్రకూడా ఉన్నదని ఆయన అన్నారు.

నిజాన్ని దాచిపెట్టడం సి.ఐ.ఎ. ఉద్దేశం కాకపోవచ్చునని, రహస్యంగా ఉంచి దర్యాప్తు జరుపుదామని సి.ఐ.ఎ. అనుకొని ఉండవచ్చునని ప్రొఫెసర్ మాక్డొనాల్డ్ అన్నారు.

గుర్తుతెలియని వింత వస్తువులు ఆకాశంలో కనిపిస్తున్నాయన్న వార్తలను గురించి దర్యాప్తు చేయడానికి ప్రొఫెసర్ మాక్డొనాల్డ్ ఇక్కడికి వచ్చారు.

11వ తేదీ నుండి కృష్ణానీరు విడుదల

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 9 (పి.టి.ఐ)

ఈ నెల 11వ తేదీ మొదలు కృష్ణా నది నీటిని డెల్టా భూములకు వదలుతారనే విషయాన్ని ప్రకటించడానికి ఆనందిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నిన్న అసెంబ్లీలో చెప్పారు.

నూతన భూమిశిస్తు విధానంపై సభలో చర్చ జరుగుతున్నపుడు, ముఖ్యమంత్రి పై విధంగా ప్రకటన చేస్తూ, వర్షాలు కురిసినందువల్ల కృష్ణా నదిలో నీటి మట్టం రోజుకు పది అడుగుల చొప్పున పెరుగుతున్నదని చెప్పారు.

ఆకాశవాణి

మంగళవారం 11-7-1967

హైదరాబాద్-ఎ

[39.42 మీ 8355 (లోపై)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]
[49.02 మీ (6.20 లోపై)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు]
[2.02 మీ (7.40 లోపై)
మ॥ 12.30 నుండి 2.30 వరకు]
[62.50 మీ (4800 లోపై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు]
405.4 మీ (740 లోపై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15విజయవాడ వలె 7-45 సుగుణ సంగీత 8-00 ఆంగములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ రిలేలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు బి రామకృష్ణ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుబాట 7-30 రేడియో వార్తా వాహిని 7-45 ఇంటిలోని పోరు బంతితగాదాయా 7-55 నిరామసంగీతం 8-00 మీరుకోరిన పాటలు 8-40 జీవన నిలయవిద్యాపీఠము 9-00ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 విజయవాడ వలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40వాతావరణ సూచన జాతీయ ప్రసార సమాప్తి.

కడప

388.3 మీ (900 లోపై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 లోపై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 లోపై)
ఉ॥ 2-00 నుండి అన్ని వార్తలు రిలే

వీణ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసార సమాప్తి.

8-00 మరాటీ శ్రోతలకు 8-30 ఆశాలతాకులర్ణి: ఖయాల్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 లోపై)
ఉ॥ వందేమాతరం, సుప్రభాతం. 6-10 భక్తిరంజని, సంప్రదాయ కీర్తనలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి (హైదరాబాద్ నుండి రిలే) 6-50బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 వి.వి.కనకదుర్గగానం 7-45 సంగీత శిక్షణ: (జూనియర్లకు) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎమ్. వి. సత్యనారాయణరావు వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00వనితావాణి 1-50 ఆంగములోమువార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 చిత్రతరంగిణి: ఫిల్మ్ సంగీతం 2-10 హైదరాబాద్ వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటనలు 6-30 సంటీమీలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుబాట (హైదరాబాద్ నుండి రిలే) రేడియో వార్తా వాహిని (హైదరాబాదు నుండి రిలే) 7-45 చిత్రతరంగిణి: ఫిల్మ్ సంగీత 8-00 ఉభయభాషలలోపరిశోధనల ఉత్తరాలకు జవాబులు 8-15 సుప్రభాత సమస్యలు 8-40 ప్రాదేశిక సుగుణ సంగీత 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 పార్వతీ పరిణయం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

11వ సంయుక్త వారం!
పద్మనాభం
శ్రీ శ్రీ శ్రీ
మర్యాదరామన్న
సాగర్-హైద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
లక్ష్మి వరంగల్ | ప్రభాత్ నిజామాబాద్ | భారత్ టాకీస్ మహబూబ్‌నగర్
—వాణీ రిలీజ్
(SKP)

16 వ సంయుక్త వారం
ఎస్.వి.ఆర్.ఫిల్మ్స్ వారి
చదరంగం
దర్శకత్వం: ఎస్. వి. రంగారావు
సంగీతం: టి. వి. రాజు
తా॥ ఎస్. వి. రంగారావు, జమున, హరనాథ్, ధూళిపాళ, అంజలీదేవి.
(3 ఆటలు మాత్రమే)
దీపక్ హైద్రాబాద్ | సెలెక్టు బొల్లారం | వెంకటలక్ష్మి ఖమ్మంమెట్టు
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
—పూర్ణారిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!



నిర్మాతలు
సురేష్‌కుమార్
శేషగిరిరావు
కథనం
ముళ్ళపూడి
వెంకటరమణ
దర్శకుడు బాపు
త్రివిధిత్రిమ్
దిల్‌షాద్-హైదరాబాద్ | అలంకార్-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30
శ్రీదుర్గాకళామందిర్ వరంగల్

నేడే చూడండి! నేడే చూడండి!!
నవజాతి చిత్రము
పట్టుకుంటే పదివేలు
అప్సర-(లాల్‌దర్వాజ) హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30
(TRUPIX)

నేడే చూడండి! నేడే చూడండి!!

బసంత్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

శేఖర్ ఫిల్మ్స్
భీమావిజయం
నిర్మాత-సి.పుల్లయ్య
ఆదుర్తి గొల్లభామ కథ
అన్నదాత ఫిల్మ్స్

ఒకే పర్యాయం
కమల్. రీగల్ హైద్రాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
రామా వరంగల్ | సుందర్ ఖమ్మంమెట్టు | అశోక్ నిజామాబాద్
—దివ్య దత్త రిలీజ్